
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం 04, ఏప్రిల్ 2024




## నిబంధనల పేరుతో వ్యాపారులను ఇబ్బందులకు గురిచేయొద్దు

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



2 లో..

# సొంతింటి కల నెరవేరేనా

- పేదల ఆశలపై ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం
- నిర్మాణ దశలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు
- నాసిరకంగా నిర్మిస్తున్నకాంట్రాక్టర్
- నిధులు లేవంటున్న సదరు కాంట్రాక్టర్



2 లో..





భద్రాద్రికొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ )-

గత ప్రభుత్వం పేద ప్రజల సొంత ఇంటి కల నెర వేర్చేందుకు కొత్తగూడెం ,పాల్వంచలో ప్రారంభించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు డొల్లతనానికి నిదర్శనంగా మారాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని శేఖరం బంజరలో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదల ఆశలపై నీళ్లు చల్లుతున్నాయి.

## రాత్రి వేళా ఇసుక ట్రాక్టర్ల గిరగిరా

- నిద్ర పోయే పరిస్థితి లేక ప్రజల ఆందోళన



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-చీకటి పడిందంటే ఇసుక ట్రాక్టర్లు గిరగిరా తిరుగుడు మొదలై, తెల్లవారే వరకు ఇదే పరిస్థితి కావడంతో గ్రామస్తులకు రాత్రివేళ నిద్ర పోయే పరిస్థితి లేకుండా పోతుందని ఆందోళన చెందుతున్నారు.

2 లో..

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా - ఐ ఓట్ ఫర్ ష్యూర్ నినాదంతో 5 కే రన్

కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) -

18 ఏళ్లు నిండిన వారంతా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవడంతోపాటు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా పిలుపునిచ్చారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే నినాదంతో 5 కే రన్ నిర్వహించారు. కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా, ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి జండా ఊపి 5కే రన్ ప్రారంభించారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ మీదుగా మార్కెట్ యార్డ్ వరకు ఈ 5కే రన్ సాగింది.వివిధ శాఖల అధికారులతో పాటు యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు, యువతీ యువకులు పెద్ద ఎత్తున 5కె రన్ లో భాగస్వాములయ్యారు.



2 లో..




## మిస్టరీగా మారిన వినిత్ మరణం

-పథకం ప్రకారం దాడి చేసి చంపేసారంటున్న బంధువులు
-అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసినట్టు తెలిపిన ఎస్సై ప్రవీణ్





2 లో..

చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-

చేసిన అప్పులు తీర్చుకునేందుకు తనకున్న ఇల్లు అమ్మలనుకున్న యువకుడు అనుమానస్పద స్థితిలో మృతి చెందడం మిస్టరీగా మారింది. ఆ ఇంటిపై కన్నేసిన సొంత మేనమామే వినీత్ పై దాడి చేసి చంపేశాడని ఆరోపిస్తు వినీత్ బంధువులు చుంచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# సొంతింటి కల నెరవేరేనా





భద్రాద్రికొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ )–గత ప్రభుత్వం పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కొత్తగూడెం ,పాల్వంచలో ప్రారంభించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు డొల్లతనానికి నిదర్శనంగా మారాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని శేఖరం బంజరలో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదల ఆశలపై నీళ్లు చల్లుతున్నాయి. రూ 21 కోట్ల వ్యయంతో 396 ఇండ్ల నిర్మాణానికి 2018 వ సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యే జలగం వెంకటరావు శ్రీ కారం చుట్టగా ఇద్దరు ఎమ్మెల్యేలు మారినా పేదల సొంతింటి కల నెరవేరటం లేదు. నిర్మాణం ప్రారంభమై ఏడేళ్లు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నచందంగా మారింది. ఈ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత నామ మాత్రంగానే ఉందనే విమర్శలూ వెల్లువెత్తుతున్నాయి.పట్టణ వ్యాప్తంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తులు ఆహ్వానించగా 5వేల మంది సొంత ఇంటి కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఏడేళ్లలో ఇప్పటికీ కేవలం 70 ఇండ్లు మాత్రమే పూర్తి అయ్యాయి. వాటిలోనూ అరాకొరా పనులు మిగిలే ఉన్నాయి.ఇప్పటివరకు రూ. 3 కోట్లు మాత్రమే డ్రా చేసిన సంబంధిత కాం ట్రాక్టర్ నిధులు లేవనే సాకుతో పనులను సాగదీస్తున్నారు .పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ పనుల్లో నాణ్యత కొరవడిందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. భవన నిర్మాణ సమయంలో హడావుడిగా పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ క్రమక్రమంగా పనుల పట్ల నిర్లక్ష్యం వహించారు. పర్యవసానంగా ప్రారంభంలో నిర్మించిన భవనాలు అప్పుడే శిథిలావస్థకు చేరుకున్న విధంగా తయారయ్యాయి. 36 ఇండ్లు పూర్తిస్థాయిలో నిర్మించామని మరో 36 ఇల్లు పూర్తిగా అవటానికి సిద్ధంగా ఉన్నాయని అధికారులు చెబుతున్నా వాస్తవం మరో విధంగా ఉంది.వందలాది ఇండ్లు పునాదుల్లోనే కునరిల్లుతున్నాయి.ఆ నిర్మాణాల ప్రదేశాలను ఒకసారి పరిశీలిస్తే భవన నిర్మాణాల్లో నాణ్యత ఎంత ఉందో అర్థమవుతుంది. ప్రభుత్వాలు మారినా పేదల సొంతింటి కల మాత్రం నెరవేరకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతుంది. 2023 మార్చి 2వ తేదీన పట్టణంలోని పాత ఆర్డిఓ కార్యాలయం వేదికగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపులో భాగంగా డ్రా పద్ధతిలో అప్పటి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఇండ్లు కేటాయించినా నేటికీ వారికి ఇళ్లను అప్పగించిన పరిస్థితి లేదు.గతంలో డ్రాలో అదృ ష్టం వరించిన వారికే ఇండ్లు ఇస్తారా లేక కొత్త ప్రభుత్వంలో మరో పద్ధతిలో ఇండ్లు కేటాయిస్తారా అనే ఆందో ళన లబ్ధిదారుల్లో నెలకొంది.వాస్తవానికి 5వేల మంది ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోగా అప్పట్లో కేవలం 300 మందికి మాత్రమే డ్రా పద్ధతిలో ఇండ్లు కేటాయించారు. ఏమాత్రం ఇండ్ల పనులు కూడా ప్రారంభం కాకుండానే అనేక మందికి డ్రా పద్ధతిలో ఇల్లు వచ్చినట్లు అధికారులు ప్రకటించారు. కొత్తగూడెం మండలంలో డబుల్ బెడ్రూమ్ లకు12000 దారకాస్తులు వచ్చాయి.వీటిలో 3000 మందిని ఎంపిక చేయటం జరిగింది.800 డబుల్ బెడ్ రూమ్ లు ఇంకా నిర్మాణంలోనే ఉన్నాయి .కానీ అది కార్యాచరణ జరగలేదు. పాత కొత్తగూడెంలో ప్రారంభించిన డబుల్ బెడ్రూమ్ లు 150 పూర్తికాగా మిగతా 650 ఇంకా నిర్మాణ దశలోనే ఉన్నాయి .లక్కీ డ్రాలో నీరు పేదలకు కేటాయించిన డబుల్ బెడ్రూమ్ లకు ప్లాట్ నెంబర్ లు కేటాయించారు కానీ ఇప్పటికి పంపిణి చేయలేదు . దీంతో లబ్ధిదారుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఇదంతా ఒక ఎత్తైతే తాము నివసించే సొంత ఇల్లు ఎంత నాణ్యంగా ఉందో అర్థం కాని పరిస్థితుల్లో లబ్ధిదారులు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ఏర్పడి నాలుగు నెలలు గడుస్తున్నా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో ఒక స్పష్టత రాకపోవడంతో అధికారుల్లో సైతం కలవరం ప్రారంభమైంది. జిల్లాకు చెందిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గృహ నిర్మాణ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టగా ఆయన జిల్లా ప్రజలకు న్యాయం చేస్తారనే ఆశతో లబ్ధిదారులు ఉన్నారు. పట్టణానికి దూరంగా ఉన్నా సొంత ఇల్లు వస్తుం దని ఆశతో ఉన్నామని లబ్ధిదారులు పేర్కొంటున్నారు.అయితే గతంలో డ్రా తీసిన సందర్భంలో పట్టణంలో పలుకుబడి కలిగిన వారి కుటుంబ సభ్యులకు పెద్ద ఎత్తున ఇండ్లు కేటాయించటం పట్ల అప్పట్లో అనేక ఆరోపణలు వచ్చాయి. అప్పటి తహసిల్దార్ రంగా ప్రసాద్ లబ్ధిదారుల ఎంపికపై విచారణ చేస్తామని ఎవరైనా అనర్హులు ఉంటే వారి స్థానంలో కొత్తవారికి ఇండ్లు కేటాయిస్తామని ప్రకటించారు. ఇంతలోనే ఎన్నికల హడావుడి ప్రారంభం కావడంతో ఇండ్ల కేటాయింపు మొదటికొచ్చింది. ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు నిధులు మంజూరు చేసి త్వరితగతిన తమకు నాణ్యమైన ఇండ్లు ఇవ్వాలని ప్రజలు వేడుకుంటున్నారు. అయితే డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నాణ్యతపై కమిటీ వేయాలని అప్పట్లో సిపిఐ, సిపిఎం,బిఎస్పి నాయకులు సైతం గతంలో ఆందోళన చేశారు. అధికారులు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

## రాత్రి వేళా ఇసుక ట్రాక్టర్ల గిరగిరా..



ఇది టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామంలోని పరిస్థితి. ముర్రేడు వాగు నుంచి ఇసుక ప్రధాన రహదారి వెంట ట్రాక్టర్లతో తరలిస్తోంటే పోలీసులు పట్టుకుంటున్నారని మరో మార్గాన్ని ఎన్నుకొని పదుల సంఖ్యలో ఇసుక లోడుతో ట్రాక్టర్లు తిరుగుతుంటే ఇళ్లలో ఉన్న వారు కూడా నిద్ర పోయే పరిస్థితి లేకుండా పోయింది. ముర్రేడు, పెద్దవాగుల నుంచి ఇసుకను మద్దిరాల, అబ్బిరెడ్డిగూడెం, బేతంపూడి, వెంకట్యాతండా మీదుగా ప్రధాన రహదారిలోకి వెళ్లి అటు నుంచి ఇల్లందుకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. పదుల సంఖ్యలో ట్రాక్టర్లు రాత్రంతా తిరుగుతూనే ఉండటంతో ముక్యంగా బేతంపూడి వాసులకే మరింత ఇబ్బందిగా మారింది. అదే కాకుండా అధిక లోడుతో వేగంగా వెళ్తుండటంతో రోడ్లు కూడా నాశనం అవుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. అడిగే వారు లేక పోవడంతో ఇసుకాసురులది ఆడింది ఆటగా మారింది. అనుమతులు లేవంటూ అధికారుల వత్తిడి పెరగడంతో ట్రాక్టర్ ఇసుకను రూ. ఐదు వేలకు పెంచి ఇష్టారాజ్యంగా దోపిడీ చేస్తున్నారు. బేతంపూడి మీదుగా అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## నిబంధనల పేరుతో వ్యాపారులను ఇబ్బందులకు గురిచేయొద్దు

కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) – ఎన్నికల నిబంధలు పేరుతో వ్యాపారులను ఇబ్బందులకు గురిచేయొద్దని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పొలిసు, ఎన్నికల శాఖ అధికారులను కోరారు. నగదు లావాదేవీల విషయంలో పొలిసు, ఈసీ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తుండటంతో బుధవారం క్యాంపుకార్యాలంలో కొత్తగూడెం మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యాపారులు ఎమ్మెల్యేలు కలిసి వినతిపత్రం అందించి తమ ఇబ్బందులలు వివరించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ వ్యాపారం చేసుకున్న అనంతరం వచ్చిన డబ్బులను మరుసటిరోజు బ్యాంకులో జమచేయడం వ్యాపారుల నిత్య ప్రక్రియఅని, ఎన్నికల నియమాల పేరుతో పోలీసులు, ఈసీ అధికారులు అత్యుత్సహం ప్రదర్శిస్తూ వ్యాపారుల డబ్బులను సీజ్ చేస్తున్నారని, డబ్బులతో బ్యాంకుకు వెళ్లినవారిని సైతం బైటకు పిలిచి సీజ్ చేస్తున్న సంఘటలలు చోటుచేసుకుంటున్నాయని ఇది సరైందికాదన్నారు. ఆధారాలు చూపినప్పటికీ డబ్బులు తిరిగి ఇచ్చేపరిస్థితి లేకుండా పోతోందని, ఈ విషయంలో వ్యాపారులకు మినహాయింపు ఇవ్వాలని, అనుమానం ఉంటే అక్కడికక్కడే పాత్రలు పరిశీలించాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసినవారిలో ఛాంబర్ అధ్యక్షులు కోదుమూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కంభంపాటి రవి, ఉపాధ్యక్షులు అశోక్రాఠీ, జాయింట్ సెక్రటరీ పల్లపోతు సాయి, మాజీ ఛాంబర్ కన్వీనర్ గుడాల అచ్యుతం, సభ్యులు పల్లపోతు ప్రేమసాయి, ముక్కా కనకేస్వర్రావు, రాంకుమార్ శారద, నారాయణ్ దాస్, గోపాల్ పంచార్య, కూర శ్రీధర్, బ్రిజ్ లాల్ అగర్వాల్, హేష్ గోయల్, పెమ్మసాని అనీల్, విజయ్ రాఠీ తదితరులు ఉన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి










అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోని ప్రతీ పౌరునికి సమాన విలువ కలిగిన ఓటు హక్కును రాజ్యాంగం మనకు కల్పిం చిందని, ఎన్నికల్లో వయస్సు అర్హత, ఓటరు జాబి తాలో పేరు గల ప్రతీ ఒక్కరు ఓటు హక్కును విని యోగించుకోవాలన్నారు. పోలింగ్ శాతం పెంచేం దుకు కళాజాత, ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యపరుస్తున్నామన్నారు. మే 13న జరిగే లోక్సభ ఎన్నికల్లో అర్హులైన వారందరు ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో స్వీప్లో భాగంగా వాక్ టూ పోలింగ్ బూత్, ఓటు వినియోగం, ప్రాముఖ్యత తెలియజేసేందుకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. 2024, ఏప్రిల్ 1 వరకు 18 ఏళ్లు నిండిన వారంతా ఏప్రిల్ 15లోగా తమ వివరాలను నమోదు చేసుకొని నూతన ఓటరు కార్డు పొందాలని కోరారు. జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్జెండర్లు ఓటు వేసేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం అందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యాచందన, ఏ ఆర్ ఓ.కాశయ్య, జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణగౌడ్, జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి పరందామరెడ్డి, జడ్పీ సీఈవో ప్రసూనారాణి, ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య, తూనికలు, కొలతలశాఖ అధికారి మనోహర్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు, జిల్లా పరిపాలన అధికారి గన్య, ఎన్నికల సూపర్డెంట్లు ధారా ప్రసాద్, రంగప్రసాద్, వివిధ శాఖల అధికారులు, యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు, యువతి, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## మిస్టరీగా మారిన వినిత్ మరణం

దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. వినీత్ కు అతని మేనమామ రెడ్డి రాము ల మధ్య ఇంటి లావాదేవీలకు సంబందించి వివాదం నడుస్తుంది. తన ఇంటికి పేపర్ లు ఇవ్వకుండా, ఆ ఇంటిని అమ్మకుండా అడ్డుపడుతున్నాడని మేనమామ రెడ్డి రాము పై ఫిర్యాదు చేసాడు. అంతేకాక తనకేదైన జరిగితే రెడ్డి రాము దే భాద్యత అని అతని వల్ల తన జీవితం నాశనం చేసాడని బంధువులు, సన్నిహితుల వద్ద వాపోయాడు. అంతలోనే ఏమైందో ఏమో కానీ వినీత్ ఆటో లో నుండి పడిపోయి తీవ్ర గాయల పాలయాడ్డని ఖమ్మం మమత ఆసుపత్రికి, అటు నుండి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.మంగళవారం వినీత్ చనిపోయాడన్న సమాచారం తెలుసుకున్న బంధువులు రెడ్డి రాము, రెడ్డి శ్రీనివాస్, సతీష్ తో పాటు మరికొందరు కలసి వినీత్ ను కిడ్నాప్ చేసి దాడి చేశారని, దాడి విషయం బయటకు రాకుండ ఉండేందుకు వాళ్లే ఆసుపత్రి తరలించారని ఇంటిని దక్కించుకోవాలన్న కుట్రతో వినీత్ పై దాడి చేసి, అతని మరణానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వినీత్ కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించిన జిల్లా ఎస్పీ



కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) – పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ ఆఫీసర్ రంగారావులను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు తన కార్యాలయంలో బుధవారం ఘనంగా సత్కరించారు. కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న ప్రసాద్, భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తూ మార్చి 31వ తేదీతో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగింది. గత 35 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఏఎస్సై ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ రంగారావులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబాల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ విధమైన సమస్యలు తలెత్తినా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సైలు నరేష్, మదార్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జి వసంత్‌పటేల్‌ను కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు..



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన కోర్టు న్యాయవాదుల బార్ అసోసియేషన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి వసంత్‌పటేల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కోర్టులో దమ్మపేట కోర్టుకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జికి మెమోరాండాన్ని అందజేశారు. ఈ క్రమంలోనే కోర్టుకు రెగ్యులర్ జడ్జిని నియమించాలని మెమోరాండంలో కోరారు. జిల్లా జడ్జిని కలిసిన వారిలో అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, సీనియర్ న్యాయవాది ఉడతనేని శ్రీనివాసరావు, అధ్యక్షులు మారం సతీష్‌కుమార్, సెక్రటరీ లక్కినేని నరేంద్రబాబు, కోశాధికారి తామ బాలరాజు, జనరల్ సెక్రెటరీ గొంది మురళీమోహన్, సంధ్య, షేక్ దర్గావలి, తదితరులున్నారు.

## సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి రూ.1,01,116 విరాళం.



అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) – మొండికుంట గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి నూతన ఆలయ నిర్మాణానికి జంగం కొమరయ్య లక్ష్మమ్మ (లేట్) కుమారుడు సాంబమూర్తి బుధవారం రూ. 1,01,116 లు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఆలయం లేని ప్రజల చిరకాలకోరికు శ్రీకారం చుట్టి దేవాలయం నిర్మాణానికి ముందుండి నడిపించిన కమిటీసభ్యులతో పాటు అందరూ భాగస్వాములై సహకరించినందుకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## పురుగు మందు తాగి విద్యార్థిని మృతి

టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిదిలోని బోడు గ్రామంలో ఓ విద్యార్థిని తల్లి మందలించిందని పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుంది. బోడు ఎస్ఐ పి.శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. బోడు గ్రామానికి చెందిన కల్తి చంద్రశేఖర్, నర్మద దంపతుల పెద్దకూతురు కల్తీ శ్రీవల్లి (16) తల్లి మందలించడంతో మంగళవారం మధ్యాహ్నం పురుగులమందు తాగింది. సాయంత్రం తన చెల్లెలు గుర్తించి తల్లితండ్రులకు తెలపడంతో వెంటనే కొత్తగూడెం ప్రభుత్వ హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# తప్పుడు ప్రకటన ముద్రించిన కంపెనీపై కేసు నమోదు



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – పాల్వంచ పట్టణంలోని ఓ హోమియోపతి స్టోర్స్ లో తనిఖీల్లో భాగంగా బుధవారం ఔషధ నియంత్రణ అధికారులు ఎల్.డి.డి. బయో సైన్స్ ప్రై లిమిటెడ్, హర్యానా కంపెనీపై కేసు నమోదు చేశారు. "ఫెవో గో" సిరప్ అనే హోమియోపతి మందును టైఫాయిడ్ జ్వరం నివారించేందుకు ఉపయోగపడుతుందని తప్పుడు ప్రకటనలు ముద్రించినందుకు గాను డ్రగ్స్ అండ్ మ్యాజిక్ నివారణలు, అభ్యంతర ప్రకటనల చట్టం 1954 కింద ఉమ్మడి ఖమ్మం ఔషధ నియంత్రణ సహాయ సంచాలకులు జి.ప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఔషధ నియంత్రణ అధికారి సి.హెచ్. సంపత్ కుమార్ సంయుక్తంగా తనిఖీ చేసి కేసు నమోదు చేసినట్లు ప్రకటనలో తెలిపారు.

## పట్టణ ప్రకృతి వనాల వాకింగ్ ట్రాక్ లను సిద్ధం చేయండి - మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్)– ఎండ తీవ్రతతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు చెట్ల కింద ఉపశమనం కలిగించే విధంగా పట్టణ ప్రకృతి వాకింగ్ ట్రాక్ వనాలను సిద్ధం చేయాలని అధికారులని ఆదేశాలు ఇచ్చినట్టు బుధవారం మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. ఉదయాన్నే పట్టణ ప్రకృతి వనం లోసరదాగా అక్కడి యువతతో కలిసి దమ్మలపాటి వాకింగ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్తమ పట్టణ ప్రకృతి వనంలో ఒకటిగా నిలిచిన మన ఇల్లందు మున్సిపాలిటీ ప్రకృతి వనాలను మళ్లీ ప్రజలకు అందుబాటులో తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రఘువరపు రాకేష్, పెద్దినేని రామకృష్ణ, సునీల్ తదితరులు పాల్గొన్నారు

## పోడు పేరుతో అడవులను నరికితే కఠిన చర్యలు తప్పవు డిఎఫ్ఓ

**– చలమల శ్రీనివాసరావు శృతివనం పనులను పరిశీలించిన డిఎఫ్ఓ కృష్ణగౌడ్**



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) పోడు పేరుతో అడవులను నరికితే కఠిన చర్యలు తప్పవని డిఎఫ్ఓ కృష్ణగౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పోకలగూడెం బీట్ రవికంపాడు సెక్షన్ పరిధిలో ఏర్పాటు చేస్తున్న శృతి వనం పనులను డిఎఫ్ఓ కృష్ణ గౌడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ జరుగుతున్న ట్రంచ్, ట్రిల్లింగ్, పనులను స్వయంగా పరిశీలించి. సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ మాట్లాడుతూ... రెండు సంవత్సరాల క్రితం గొత్తికోయల చేతిలో దారుణ హత్యకు గురైన చలమల శ్రీనివాసరావు మృతి చెందిన ప్రాంతాన్ని ఆయన పేరు మీద శృతి వనం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా నేడు జరుగుతున్న ట్రిల్లింగ్, ట్రంచ్ వర్కును పరిశీలించడం జరిగిందన్నారు. ఇప్పటికే ట్రంచ్ కొట్టడం పూర్తయిందని ట్రిల్లింగ్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నయన్నారు. ఇక రాబోయే రోజుల్లో అడవులను పూర్తిస్థాయి సంరక్షించడం అడవుల్లోకి ఇతర వ్యక్తులు ఎవరు వెళ్లకుండా పటిష్ట ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా పోడు పేరుతో అడవులను నరికిన, అడవిని ధ్వంసం చేసిన, అట్టివారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ అధికారి సిహెచ్ ఎల్లయ్య, బీట్ ఆఫీసర్లు, సెక్షన్ ఆఫీసర్లు, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ వంద రోజుల పాలన లో పురోగతి లేదు





**– బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి వినోద్ రావు**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– కాంగ్రెస్ వంద రోజుల పాలనలో పురోగతి లేదని,ఆరు గ్యారెంటీల వంటి అడ్డగోలు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఖమ్మం బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కాంగ్రెస్ పాలనపై సెటైర్ లు వేశారు .కొత్తగూడెం నియాజకవర్గ పరిధిలోని పాల్వంచ దమ్మపేట సెంటర్లో ఖమ్మం పార్లమెంటు ఎన్నికల కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం తాండ్ర వినోద్ రావు మాట్లాడారు. దేశంలో బిజెపి హవా నడుస్తోందని,యావత్ దేశం మొత్తం మోడీ మూడోసారి ప్రధాని కావాలనీ కోరుతోందన్నారు .దేశరక్షణకు మోడీ చిరునామా అన్నారు.రామాలయ నిర్మాణం ఒక్క మోడీ వల్లే సాధ్యమైందన్నారు. ఖమ్మం పార్లమెంట్ సమగ్ర అభివృద్ధికి రూపొందించిన చక్కటి మేనిఫెస్టో ప్రజల్లోకి వెళ్తానన్నారు. ఖమ్మంలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని, తనకు ఓటు వేస్తే మోడీ కి వేసినట్లేనన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం బీజేపీ జిల్లా అధ్యక్షుడు కె.వి. రంగా కిరణ్, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి కొత్తగూడెం మాజీ జిల్లా అధ్యక్షులు, బీజేపీ ప్రభారి శ్రీకాంత్, పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, జాయింట్ కన్వీనర్ జిల్లారపు శ్రీనివాసరావు, బిజెపి మాధవి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాసరావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి నోముల రమేష్, అధికార ప్రతినిధి పోనిశెట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్, పాల్వంచ మున్సిపల్ ప్రెసిడెంట్ రాకేష్, పాల్వంచ మండల అధ్యక్షుడు పోలోజు క్రాంతి చారి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలని ప్రారంభించిన వ్యవసాయ శాఖ ఏడిఏ



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని చిన్న రాయిగూడెం, సమితి సింగారం, రామానుజవరం, మణుగూరు, పగిడేరు, చిక్కుడుగుంట, గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలని వ్యవసాయ శాఖ ఏడిఏ తాతారావు ప్రారంభించారు. ఈ కేంద్రాల ప్రారంభోత్సవానికి ఏఈఓ పవన్, రవి, సీఈవో జ్ఞాన దాసు, రైతులు పాల్గొన్నారు.

## ఏడుగురిపై బైండోవర్ కేసు నమోదు



టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్) – మండలంలోని బద్దుతండా, బొమ్మనపల్లి, మద్రాస్ తండాకు చెందిన ఏడుగురిపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ, ఎస్ఐ రాంప్రసాద్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామాల్లో గతంలో నాటుసారా అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో ముందస్తు చర్యల్లో భాగంగా ఈ ఏడుగురిపై బైండోవర్ కేసులు నమోదు చేసి డిప్యూటీ తహసీల్దార్ ముత్తయ్య ఎదుట హాజరుపరిచినట్లు తెలిపారు. అనంతరం పూచికత్తుపై విడుదల చేసినట్లు చెప్పారు. ఎక్సైజ్ ఎస్ఐ అచ్చారావు, ఎక్సైజ్ సిబ్బంది తులస్య, చారి ఉన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి





**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా**

కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) – వచ్చే పార్లమెంట్ ఎన్నికలు జిల్లాలో సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అన్నారు. బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని సక్రమంగా పాటిస్తూ సహకరించాలని జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ఈవీఎం మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని తెలిపారు. జిల్లాలో పినపాక-250, ఇల్లందు-242, కొత్తగూడెం-253, అశ్వరావుపేట-184, భద్రాచలం-180 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 1109 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 1502(బియు), 1582(సియు) ఈవీఎం, 1618 (వివిప్యాట్) అందుబాటులో ఉన్నవి మొదటి రాండమైజేషన్ ప్రక్రియలో భాగంగా 1385(బియు), 1385(సియు) ఈవీఎం, 1551(వివిప్యాట్) లను కేటాయించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం అదనంగా ఈవీఎం కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. ఓటర్లను మద్యం మనీతో ప్రలోభాలకు గురి చేస్తే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదుదారుని వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. 100 నిమిషాల్లో ఎన్నికల అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు హక్కును నమోదు చేసుకునేలాగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపర్డెంట్లు ధారా ప్రసాద్, రంగప్రసాద్, ఎన్ఐసీ సుశీల్, ఎలక్షన్ సిబ్బంది నవీన్, ఆమ్ ఆద్మీ పార్టీ రాంబాబు, భారతీయ జనతా పార్టీ నోముల రమేష్, బహుజన్ సమాజ్ పార్టీ ఎర్ర కామేష్, సిపిఎం పార్టీ యు.నాగేశ్వరరావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ లక్ష్మణ్అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ 400 మీ॥ పరుగుపందెంలో విజయం సాధించిన ఆశాశ్రీ

**– అభినందించిన బిజెపి మండల అధ్యక్షులు రాయుడు నాగేశ్వరరావు**

చుంచుపల్లి, సూర్య (మేజర్న్యూస్) – మండలపరిధిలోని చుంచుపల్లితండాకు చెందిన బాదావత్ ఆశాశ్రీ ఇటీవల వరంగల్లో జరిగిన అథ్లెటిక్స్ 400 మీటర్స్ పరుగు పందెంలో విజయం సాధించడం జరిగింది. విషయం తెలుసుకున్న బిజెపి చుంచుపల్లి మండల అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్రావు కుమారుడు తాండ్ర వినీత్లు బుధవారం ఆశాశ్రీ ఇంటికి వెళ్లి వాళ్ళ కుటుంబాన్ని అభినందించారు. ఈ సందర్బగా వారు మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన బీహార్లో జరుగు పరుగు పందెంలో విజయాన్ని సాధించాలని, చదువులో రాణించాలని, తద్వారా కుటుంబానికి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



# ఉగాది ఉత్సవాలను జయప్రదం చేయండి



**– కరపత్రాలను ఆవిష్కరించిన రాజుగౌడ్**

పాల్వంచ, సూర్య (మేజర్న్యూస్) – తెలుగు ప్రజల నూతన సంవత్సరం క్రోధినామ సంవత్సర ఉగాది పండుగ ఉత్సవాలను పట్టణ ప్రజలు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పాల్వంచ కళాపరిషత్ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్ పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక వేణుగోపాల్ థియేటర్ ప్రాంగణంలో ఈ నెల 9, 10, 11 తేదీల్లో 3 రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. తొలుత కరపత్రాలను కళాపరిషత్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బిక్కసాని సుధాకర్రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20యేళ్ళుగా ఉగాది ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో కవితా రచనల పోటీలు నిర్వమిస్తున్నామన్నారు. 3 రోజులపాటు జానపత నృత్యాలు, భరతనాట్యం, హాస్యవల్లరి, మిమిక్రి లాంటి పేరుకలిగిన కళాకారులచే ఏర్పాటు చేశామన్నారు. ఖమ్మం, వరంగల్, విజయవాడ ప్రాంతాల నుండి కళాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాపరిషత్ ఉపాధ్యక్షులు డాక్టర్ బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి వి.కొండలరావు, ప్రముఖ నవలా రచయిత కాంతరావు, టి.లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ర్యాండమేజేషన్ ప్రక్రియ పూర్తి



అభ్యర్థులు దేశంలో లో ఎక్కడైనా ఓటు హక్కు కలిగి ఉండాలి.

ప్రపోజర్లు ఆయా నియోజకవర్గంలో ఓటు హక్కు కలిగి ఉండాలి.

ఓటు ఉందో, లేదో విధిగా తనిఖీ చేసుకోవాలి.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి పి గౌతమ్.

**ఖమ్మం, సూర్య బ్యూరో ఏప్రిల్ 3:**

ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి సెగ్మెంట్లకు సంబంధించిన 1459 పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివిప్యాట్ల మెదటి ర్యాండమేజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్లైన్ ద్వారా పారదర్శకంగా ఇవిఎం యంత్రాల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు ఆయన అన్నారు. ఖమ్మం సెగ్మెంట్ పరిధిలోని 355 పోలింగ్ కేంద్రాలకు గాను 24 శాతం అదనంతో 440 బ్యాలెట్ యూనిట్లు, 440 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంతో 497 వివిప్యాట్లు కేటాయించబడినట్లు, పాలేరు సెగ్మెంట్ పరిధిలోని 290 పోలింగ్ కేంద్రాలకు గాను 24 శాతం అదనంతో 359 బ్యాలెట్ యూనిట్లు, 359 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంతో 375 వివిప్యాట్లు, మధిర సెగ్మెంట్ పరిధిలోని 268 పోలింగ్ కేంద్రాలకు గాను 25 శాతం అదనంతో 335 బ్యాలెట్ యూనిట్లు, 335 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంతో 352 వివిప్యాట్లు, వైరా సెగ్మెంట్ పరిధిలోని 252 పోలింగ్ కేంద్రాలకు గాను 25 శాతం అదనంతో 315 బ్యాలెట్ యూనిట్లు, 315 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంతో 352 వివిప్యాట్లు, సత్తుపల్లి సెగ్మెంట్ పరిధిలోని 294 పోలింగ్ కేంద్రాలకు గాను 25 శాతం అదనంతో 367 బ్యాలెట్ యూనిట్లు, 367 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంతో 411 వివిప్యాట్లు ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించబడినట్లు జిల్లా ఎన్నికల అధికారి అన్నారు. ర్యాండమైజేషన్ ప్రకారం ఇవిఎం లను వేరుచేసి, భద్రత నడుమ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారంతో సంబంధిత స్ట్రాంగ్ రూంలకు తరలించనున్నట్లు తెలిపారు. ఖమ్మం, పాలేరు సెగ్మెంట్ల కు సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో, వైరా సెగ్నెంట్ కు సంబంధించి వైరా లోని సాంఘీక సంక్షేమ బాలిక రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో, సత్తుపల్లి సెగ్మెంట్ కు సంబంధించి జ్యోతినిలయం హైస్కూల్ లో, మధిర సెగ్మెంట్ కు సంబంధించి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్ట్రాంగ్ రూంలు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన అన్నారు. శిక్షణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణ కు 146 ఇవిఎం లను కేటాయించామన్నారు. ఈనెల 18 న నోటిఫికేషన్ వెలువడనున్నట్లు, ఈ నెల 25 వరకు నామినేషన్ల స్వీకరణ, 26న స్క్రూటిని, చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఏప్రిల్ 8 నుండి హెల్ప్ డెస్క్ ప్రారంభించి, నామినేషన్ల ఫారాలు అందజేస్తామని, నామినేషన్ల దాఖలుకు ఇసిఐ నుండి వచ్చిన ప్రింటెడ్ ఫారం లు అందజేస్తామన్నారు. పోటీచేయు అభ్యర్థులు, దేశంలో ఎక్కడైనా ఓటుహక్కు కలిగివుండాలని, ప్రపోజర్లు ఆయా నియోజకవర్గంలో ఓటుహక్కు కలిగి ఉండాలని అన్నారు. ఓటు ఉందో, లేదో తనిఖీ చేసుకోవాలని ఆయన తెలిపారు. ఓటు నమోదుకు ఏప్రిల్ 15 న చివరి గడువు ఉన్నప్పటికి, అప్పటి వరకు వేచిచూడక వెంటనే దరఖాస్తుచేసుకోవాలన్నారు. అనుమతుల కొరకు 48 గంటల ముందస్తుగా దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు గురువారం తుది ఎలక్టోరోల్ పబ్లికేషన్ చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. ఫైనల్ పబ్లికేషన్ రాగానే కాపీ అందజేస్తామన్నారు. ఓటర్ హెల్ప్ లైన్, సి-విజిల్ యాప్ లకు విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఎపిక్ కార్డుల పంపిణీకి చర్యలు చేపట్టామన్నారు. ఎన్నికల విధుల సిబ్బందికి ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు, దీనిపై ఏజెంట్లకు అవగాహన కల్పించాలన్నారు. 85 సంవత్సరాలు పైబడినవారు, దివ్యా%శీ%గులకు హెూం ఓటింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు అన్ని పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బీఎస్పీ పార్టీ ప్రతినిధి చెరుకుపల్లి నాగేశ్వరరావు, బిజెపి పార్టీ ప్రతినిధి జీఎస్ ఆర్ఎ. విద్యాసాగర్, సిపిఐ (ఎం)పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాశ్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, టిడిపి పార్టీ ప్రతినిధులు పాలడుగు టిఆర్. కృష్ణప్రసాద్, కొండబాల కరుణాకర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# యస్.బి.ఐ.టి.లో సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

**ఖమ్మం సూర్య బ్యూరో**

విద్యార్థినిలు, స్త్రీలు పరిచయంలేని వ్యక్తుల కాల్స్, వీడియో కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ డి.యస్.పి. సి. హెచ్.ఆర్. వి. ఫణీందర్ తెలిపారు. క్యూఆర్ స్కాన్, మెసేజ్ లలో వచ్చే లింక్ పై క్లిక్ చేయడం, ఒ.టి.పి వంటి విషయాలలో కూడా జాగ్రత్త వహించాలని వారు తెలిపారు. వీటి వలన ఆర్థిక నష్టంతో పాటు పరువు నష్టం కూడా సంభవిస్తుందని వారు తెలిపారు. బ్యాంకింగ్ లావాదేవీలు జరిపేటప్పుడు ఒకటికి రెండు సార్లు సరిచూసుకోవాలని వారు సూచించారు. ఈ దశాబ్దంలో నేరాలు అధికంగా అంతర్జాలాన్ని ఉపయోగించి జరుగుతున్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సైబర్ నేరాలపై అన్ని తరగతుల వారు అవగాహన కలిగి ఉండాలని వారు అభిప్రాయపడ్డారు. పరిచయం లేని వారి కాల్స్ మరియు టెక్ట్స్ సందేశాలపై అప్రమత్తంగా ఉండాలని వారు విద్యార్థులకు దిశానిర్దేశం చేసారు. అంతర్జాలంలో అభించే యాప్ను వినియోగించడం వల్ల ఎన్నో నేరాలు నమోదు అవుతునట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.. జి. ధాత్రి తెలిపారు. ప్లేస్టోర్లో లభించే గేమ్ యాప్స్ మరియు నగదు గెలుపొందే యాప్పై జాగ్రత్త వహించాలని వారు తెలిపారు. ఇటువంటి యాప్స్ వినియోగదారుని ఆకర్షించేందుకు ఎన్నో ఎత్తుగడలు అవలంభిస్తామని వారు తెలిపారు. ఖమ్మం పోలీస్ కమీషనరేట్ సైబర్ క్రైమ్ విభాగము వారి సహకారంతో నిర్వహించిన ఈ అవగాహనా సదస్సు విద్యార్థులను అప్రమత్తం చేస్తుందని కళాశాల ప్రిన్సిపల్ డా.. జి. రాజ్ కుమార్ తెలిపారు. మార్ఫింగ్, హాకింగ్, సోషల్ ఇంజనీరింగ్ అటాక్స్, మాల్వేర్స్ వంటి అనే అంశాలపై అవగాహన కల్పించామని వారు తెలిపారు. సమాజాన్ని సైబర్ నేరాలపై అప్రమత్తం చేసే యాప్ను విద్యార్థులు తయారు చేయాలని వారు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.. కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా.. ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా.. జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.






# టైలర్స్ యూనియన్ అధ్యక్షులుగా సత్యా టైలర్స్ ఉమామహేశ్వరరావు



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 3, సూర్య న్యూస్**

పట్టణ టైలర్స్ యూనియన్ అధ్యక్ష ఎన్నికలలో 277 ఓట్లు పోలవగా పట్టణానికి చెందిన సత్య టైలర్స్ పి ఉమామహేశ్వరరావుకు 196 ఓట్లు, డి ఎన్ చారి కు 86 ఓట్లు పోలవగా సత్యా టైలర్స్ ఉమామహేశ్వరరావు 105 ఓట్ల ఆదిక్యంతో పట్టణ టైలర్స్ యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. పట్టణ టైలర్స్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఉమామహేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అక్రమంగా తరులుతున్న మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ముదిగొండ మండలం నుంచి అక్రమంగా తరలివస్తున్న ఇసుక ట్రాక్టర్లు ను నేలకొండపల్లి పోలీసులు పట్టుకున్నారు.పోలీసులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.ముదిగొండ మండలం లోని పెద్దమండవ గ్రామ శివారులోని ఏరువాక ప్రాంతం నుంచి అక్రమంగా పెద్దమండవ కు చెందిన ట్రాక్టర్లు మూడు ఇసుక ట్రాక్టర్లు నేలకొండపల్లి మండలం లోకి తీసుకొస్తుండుగా మండలం లోని గువ్వలగూడెం గ్రామం వద్ద పట్టుకున్నారు.మూడు ట్రాక్టర్ల యాజమానులు, డ్రైవర్లు పై కేసులు నమోదు చేసినట్లు నేలకొండపల్లి ఎస్సై తోట నాగరాజు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చట్టం ను ఉల్లంఘించి ఇసుక ను అక్రమంగా తరలిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని హెచ్చరించారు.

# నామా ను ఘనంగా సన్మానించిన బంధం




**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నకు బోనకల్ మండలంలోని జానకీపురం గ్రామానికి విచ్చేసిన ఖమ్మం ఎంపీ, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావును బుధవారం ఆ పార్టీ మండల కార్మిక సంఘం నాయకుడు బంధం. నాగేశ్వరరావు పూల మాలలతో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బంధం నాగేశ్వరావు మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు అత్యధిక మెజారిటీతో గెలుపొందేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.

నామా నాగేశ్వరరావును మూడోసారి ఖమ్మం పార్లమెంటు అభ్యర్థిగా గెలిపిస్తే జిల్లా మరింత అభివృద్ధికి కృషి చేస్తారని పేర్కొన్నారు. గత రెండు పర్యాయాలుగా నామా నాగేశ్వరరావు జిల్లాలోని ప్రజల సమస్యలపై పార్లమెంటులో తన వాణిని వినిపించారని అన్నారు. మూడోసారిగా ఖమ్మం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల రణరంగంలోకి దిగుతున్న నామాన్ని గెలిపిస్తే జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. మండలంలోని నాయకులతోపాటు కార్యకర్తలందరూ సైనికులుగా పనిచేసి అత్యంత మెజారిటీతో గెలిపిస్తే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మరింత అభివృద్ధికి బాటలు వేస్తారని తెలిపారు. నామా నాగేశ్వరావు అఖండ మెజారిటీతో గెలిపించుకొని కెసిఆర్ అండగా ఉండాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా సమన్వయంతో కలిసి పనిచేసి నామాకు మెజారిటీ తీసుకురావడంలో పార్టీ శ్రేణులు అందరి కృషి ఉండాలన్నారు.

# సిగ్మా ల్యాబ్ (రక్త పరీక్ష కేంద్రం) అధినేత కృష్ణ సేవలు అభినందనీయం

## ప్రయాణికులకు ఆర్‌టీసీ సిబ్బందికి మజ్జిగ వితరణ:

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ :**








పట్టణంలో ప్రముఖ రక్త పరీక్ష కేంద్రం అధినేత పరిగడుపు కృష్ణ మానవతా దృక్పథంతో నూతన బస్ స్టాండ్ లో బుధవారం ప్రయాణికులకు, ఆర్ టీ సీ సిబ్బందికి మజ్జిగ వితరణ చేసి ఆయన మానవత్వాన్ని చాటుకున్నారు. అనంతరం కృష్ణ మీడియాతో మాట్లాడుతూ, సమాజంలో నాకు ఇటువంటి సహాయం చేయడము చాలా సంతోషంగా ఉన్నదని ఆయన తెలిపారు. అందులో భాగంగా ఆర్ టీ సీ సిబ్బంది పరిగడుపు కృష్ణ కు వారి కుటుంబ సభ్యులు అందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్క్రమంలో ఆర్ టీ సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యం

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ (3) :**



మేక సిరి చందన పట్టణంలో గల లిటిల్ ఫ్లవర్ పాటశాలలో విద్యను అభ్యర్దిస్తూ , సీ ఓ ఈ పరీక్ష వ్రాసి తనదైన శైలిలో తెలంగాణ రాష్ట్రంలోని అత్యంత ప్రసిద్ది చెందిన గౌలిదొడ్డి కళాశాల యందు యం పీ సీ గ్రూపులో సీటు సాధించి వారి తల్లదండ్రులకు, పాటశాల , యాజమాన్యానికి మంచి పేరు తెచ్చిన శుభ తరుణంలో బాలిక సిరి చందనకు పాటశాల యాజ మాన్యం నోరు తీపి చేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పింగుల అజితకు నవోదయాలో అవకాశం

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ (3) :**



పట్టణంలో లిటిల్ ఫ్లవర్ పాటశాలలో 5 వ, తరగతి చదువుతున్న విద్యార్ధిని, పింగుల అజిత 2024 వ, సంవత్సరం జనవరి నెలలో 6 వ, తరగతి లొ ప్రవేశం కొరకు నవోదయ లో పరీక్ష వ్రాయడం జరిగిందని, అట్టి వ్రాసిన పరీక్ష ల్లో ఆ బాలిక విజయాన్ని సాధించి నవొదయలో అవకాశం దక్కిచుక్కున్న శుభ తరుణంలో ఆమెకు పాటశాల యాజ మాన్యం ఆ బాలికకు పాటశాల తరపున ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## సింగరేణి గ్రామ మహిళలకు చీరలు పంపిణి చేసిన గౌసుద్దీన్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 3 ) గ్రామంలో ముస్లిం సోదరుల రంజాన్ పండుగ సందర్భంగా వైరా నియోజవర్గ బీఆర్ఎస్ మీడియా ఇంచార్జీ ఎస్‌కే.గౌసుద్దీన్ మహిళలకు బుధవారం చీరెలు పంపిణి చేశారు.సింగరేణిలోని భరత్‌నగర్ కాలనీకి చెందిన పేదల మహిళలకు ఇంటింటికి తిరిగి గౌసుద్దీన్ చీరలను అందజేశారు.ఈసందర్బంగా గౌసుద్దీన్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ప్రతి ముస్లిం స్తోమతకు తగినట్లు జకాత్,ఫిత్రా పేరుతో పేదలకు దానం చేయాలని ఖురాన్ బోధిస్తుందన్నారు. క్రమశిక్షణ,దాతృత్వం, ధార్మిక చింతనల సమూహామే రంజాన్ అని అన్నారు.రంజాన్ సందర్బంగా పేదహిళలకు చీరలు పంపిణి చేసిన గౌసుద్దీన్‌ను పలువురు ఆభినంచారు. ఈకార్యక్రమంలో సోమందుల నాగరాజు పాల్గొన్నారు.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

**కల్లూరు సూర్య న్యూస్ ఏప్రిల్ (3) :**

మండల పరిధి వెన్నవల్లి గ్రామానికి చెందిన ఆవుల నాగేశ్వరావు లక్ష్మీదేవి దంపతుల కుమారుడు చిరంజీవి వినోద్ కుమార్ చిరంజీవి నవ్య ల వివాహ వేడుకకు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరై నూతన వధూ వరులను ఆశీర్వాదించారు. అందులో భాగంగా, అదే గ్రామానికి చెందిన బండారు శ్రీను ,సత్యవతి దంపతుల కుమార్తె , చిరంజీవి పుష్పలత వివాహ వేడుకకు హాజరై వారిని ఆయన ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు , జడ్పీటీసీ సభ్యులు కట్టా అజయ్ కుమార్, మండల పార్టీ ఎంపీటీసీ సభ్యులు ఉప్పు సుబ్బారావు, ఇనపనూరి మోహన్ రావు, తిరపతి రావు, గోపి, ఇనపనూరి సుందర రావు, గద్దల కృష్ణ, మట్టి సత్యం,



వేల్పుల కుటుంబరావు, మేడి సీతయ్య, పెద్ద అలీ, మట్టి మధు, ఉల్లా సత్యం తదితరులు పాల్గొన్నారు.

# వైరా లో వ్యవసాయ అనుబంధ ఫిషరీస్ కళాశాల ఏర్పాటు చేయాలి

## ఎస్ ఎఫ్ ఐ వైరా నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పుప్పాల నాగరాజు,కోట ప్రేమ్ కుమార్




**వైరాసూర్యరూరల్:**

వైరా నియోజకవర్గ కేంద్రం లో వ్యవసాయ అనుబంధ ఫిషరీస్ కళాశాల ఏర్పాటు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) వైరా నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పుప్పాల నాగరాజు,కోట ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు. ఎస్ ఎఫ్ ఐ నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా మహాసభ చేసిన తీర్మానాలు బుధవారం బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగరాజు, ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ నూతన విద్యా విధానం పేరుతో కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ విద్య ను ప్రోత్సహించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను ధ్వంసం చేస్తుంది అని అన్నారు, వైరా లో ఇంటర్ తర్వాత అవసరమైన విద్య కు ప్రభుత్వ విద్యా సంస్థలు లేకపోవడం సిగ్గు చేటు అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం వైరా లో ఫిషరీస్ కళాశాల ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ ఉపాధ్యక్షులు,వేమురి అజయ్,హేమంత్, జస్వంత్,సంతోష్, చరణ్ , గోపి తదితరులు పాల్గొన్నారు

# కేంద్రంలో రానున్నది బీజేపీ ప్రభుత్వమే తాండ్ర వినోద్ రావు

**వైరాసూర్యమేజర్ న్యూస్:**

పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులు అధికంగా గెలుపొంది, కేంద్రంలో తిరిగి బీజేపీ ప్రభుత్వం రానున్నదని ఖమ్మం పార్లమెంటు బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ధీమా వ్యక్తం చేశారు. వైరాలోని పరుచూరి గార్డెన్ లో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని, వారిని ఉద్దేశించి మాట్లాడుతూ... పదేళ్లుగా ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో పేదరిక నిర్మూలనకు అనేక సంక్షేమ పథకాలను అందించారన్నారు. అందుకే మోడీ పాలనను దేశ ప్రజలు తిరిగి కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా బిడ్డను.. ఇక్కడి సమస్యలు తెలిసిన వాడిని... మీరు కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే మీ సమస్యలపై పార్లమెంటులో గళమెత్తుతానన్నారు. బీజేపీ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

తెలుగుదేశం, జనసేన, ఎమ్మార్పీఎస్ తో పాటు కుల సంఘాలతో గ్రామ గ్రామాన దూసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ప్రధాన కార్యదర్శులు భూక్యా శ్యామ్ రాథోడ్, నున్నా రవి, పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోవూరు నాగేశ్వరరావు,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరు రమేష్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు చావా కిరణ్, జిల్లా కార్యదర్శి బండారు నరేష్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రవి రాథోడ్, పార్లమెంట్ ఇంచార్జి శ్రీకాంత్, అసెంబ్లీ ఇంచార్జి రుక్మరావు, జిల్లా నాయకులు ఏపూరి శ్రీనివాసరావు, మహిళా నాయకురాలు సంధ్య తదితరులు పాల్గొన్నారు.





# కామ్రేడ్ చావా శంకరయ్య 31వ వర్ధంతి నివాళులర్పించిన సిపిఎం నాయకులు

**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:**

ముదిగొండ మండలం బుధవారం పమ్మి గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ చావా శంకరయ్య 31వ వర్ధంతి పురస్కరించుకొని సిపిఎం ఆధ్వర్యంలో చావా శంకరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ టీఎస్ కళ్యాణ్ మాట్లాడుతూ భూమి కోసం. భుక్తి కోసం. వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టుల నాయకత్వంలో సాగిన వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆమె ముఖ్య భూమిక పోషించారని. దున్నేవారికి భూమి కావాలని నైజాం నవాబు గద్దె దిగాలని సాగిన మహోత్తర సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన ఉద్యమం అన్నారు.ఎర్రజెండా ఊపిరిగా పోరాటమే ఆయుధంగా సాగిన పోరాటంలో చాలా శంకరయ్య కీలక పాత్ర పోషించారు అన్నారు. వారు గొప్ప ఆదర్శ కమ్యూనిస్టు అని ఆమె నిరడం భారత నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ సీనియర్ నాయకులు బుగ్గవీటి నరసయ్య,కొండమీది అబ్రహం, శాఖ కార్యదర్శి చావా శ్రీనివాసరావు,శాఖ సభ్యులు కొండమీది రఘుపతి, నకరికంటి నరసింహారావు, రాయబారపు, ఉపేందర్,





రాయబారపు నాగేశ్వరరావు,బుగ్గవీటి నాగేశ్వరరావు,మరియు కుటుంబ సభ్యులు చావా అమరయ్య, చావా నాగార్జున,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ లో మీడియా సెంటర్ ఏర్పాటు

## ప్రారంభించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి పి గౌతమ్,సిపీ సునీల్ దత్

**ఖమ్మం, సూర్య బ్యూరో ఏప్రిల్ 3:**
లోకసభ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మీడియా సెంటర్ ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి బుధవారం ప్రారంభించారు. మీడియా సెంటర్ లో ఏర్పాట్లను పరిశీలించారు. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, డిపిఆర్వో ఎం.ఏ. గౌస్, అదనపు పిఆర్వో వి. శ్రీనివాసరావు, పాత్రికేయులు పాల్గొన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి, ఖమ్మం కార్యాలయంచే జారిచేయనైనది.





# మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి ఓఆర్ఎస్ మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ




**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**
రోజురోజుకు ఎండలు మండిపోతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 40-41 డిగ్రీలు దాటుతుంది. ఉదయం 8 గంటల నుంచి భానుడు ఠారెత్తిస్తున్నాడు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం 4 గంటల వరకు వేడిగాలులతో జనం అల్లాడిపోతున్నారు. ఇంట్లో ఉన్న కొన్నిసార్లు వడదెబ్బ కు గురవక తప్పదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాంటి ఈ సమయంలో మున్సిపల్ కార్మిక సిబ్బంది ప్రాణాలు ఓడ్డీ ఎండలో పనిచేస్తున్నారు అలాటి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు వడదెబ్బ తగలకుండా ఉండేందుకు బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అహ్మద్ సఫీ ఉల్లా ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోరమ వేసవికాలంలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తల గురించి మున్సిపల్ సిబ్బంది వివరించారుఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ ఇ నరేష్ రెడ్డి , డాక్టర్ రమాదేవి , ఏఎన్ఎం, ఆశ వర్కర్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల తొలగింపుపై ఆందోళన

**ముదిగొండ సూర్య మేజన్ న్యూస్:**
ముదిగొండలోని చెంగువాంగ్ బయోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మిర్చి ఫ్యాక్టరీ గేటు ఎదుట ఆందోళన చేపట్టారు.15 సంవత్సరాలుగా కంపెనీనే నమ్ముకొని పనిచేస్తున్న తమను మిర్చి అందటం లేదన్న సాకుతో తొలగించడం సరికాదన్నారు. ఈ ఫ్యాక్టరీ నమ్ముకుని పని చేస్తున్న వారిని తీసి ఇతర రాష్ట్రాలకు కూలిన పెట్టుకోవడం సరికాదని అన్నారు.కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని కార్మికుల డిమాండు చేశారు.



# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**
మధిర మండల పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం ఇసుక రేవు నుండి అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ ను మంగళవారం రాత్రి మధిర టౌన్ పోలీస్ లు పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించినట్లు టౌన్ ఎస్ఐ సంధ్య తెలిపారు.

# దాతల సహకారం కోసం ఎదురుచూపు

**సత్తుపల్లి టౌన్ ,ఏప్రిల్ 3, సూర్య న్యూస్**
మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ నిరుపేద కుటుంబానికి చెందిన షేక్ లాల్ మహమ్మద్, జాన్బి కూతురు నజీమా రెండు కిడ్నీలు చెడిపోయి డయాలసిస్ చేయించుకుంటుంది మరోవైపు కిడ్నీ సమస్యలతో బాధపడుతూ థైరాయిడ్ సమస్య ఎక్కువగా ఉండటంతో పరిస్థితి విషమించిద్దని అత్యవసర పరిస్థితుల్లో వైద్యులు హైదరాబాదులో చూంచుకోవాలని సూచించారు. కూలి పని చేసుకుని రెక్కాడితే డొక్కాడని పరిస్థితుల్లో బిడ్డను బతికించుకోవడం కోసం దాతల సహకారాన్ని అర్జిస్తున్నారు. ఆ కుటుంబానికి మానవతా దృక్పథంతో సహాయ సహకారాలు అందించాలని ఆ బిడ్డ తల్లిదండ్రులు కోరుతున్నారు. 7386762837 కు సహాయం అందించాలని కోరారు.



# నూతన దంపతులను ఆశీర్వదించిన నామా, వద్దిరాజు, తాతా మధులు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
బోనకల్ కు చెందిన ప్రధాన పత్రికా విలేకరి తమ్మారపు బ్రహ్మాం, కృష్ణవేణిల తనయురాలు లక్ష్మి, రాజశేఖర్ నూతన వధూ వరులను ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రావులు బుధవారం ఆశీర్వదించి పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం,పాలవంచ రాజేష్, భాను ప్రతాప్, తన్నీరు రవికుమార్, తాళ్లూరు హరీష్, తమ్మారపు వెంకటేశ్వర్లు బోయిన శేఖర్ బాబు, ఓరుగంటి ఈశ్వర శ్రీనివాస్ , తదితరులు ఉన్నారు.

# టిఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్ లో ఉచిత డి.ఎస్.సి శిక్షణ

## షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న టి.ఎస్ స్టడీ సర్కిల్ సర్కిల్ నందు ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి 2 నెలల ఉచిత డి.ఎస్.సి కోచింగ్ ను ఖమ్మం నగరం లోని కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల యందు ప్రారంభించడం జరిగిందని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటన లో తెలిపారు.మొత్తం 100 మంది విద్యార్థులు ఎంపిక కాగా 69 మంది రిపోర్ట్ చేయడం జరిగిందని,వీరికి ఉచిత కోచింగ్, భోజనం వసతి కల్పించనున్నట్లు తెలిపారు.

# సాయిస్ఫూర్తి విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 3, సూర్య న్యూస్**
బీటెక్ రెండవ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈఈఈ బ్రాంచ్ నందు షేర్ రహమత్ పాషా, కనపర్తి గోపీచంద్, మెకానికల్ బ్రాంచ్ నుండి మోరంపూడి హిమంత్, ఈసీఈ బ్రాంచ్ నుండి మానీకల సాయికిరణ్, తుర్లపాటి రమ్య, సి ఎస్ సి బ్రాంచ్ నుండి తడికమళ్ళ పుష్పలత, గరిడేపల్లి సాయి సునంద, సీ ఎస్ ఎమ్ బ్రాంచ్ నుండి చిరుమామిళ్ల వర్షిని, షేక్ సమీరా, ఏఐ డీఎస్ బ్రాంచ్ నుండి పందిటి తేజశ్రీ, చెన్ను సాయి, మైధిలి, జలధాని శివ శశాంక్,లు పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బండి పార్థసారధి రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రష్టి బండి అన్విద ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు కృషి అభినందనీయంవని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఊటుకూరు శేషారత్నకుమారి మాట్లాడుతూ జేఎన్టీయూ ఫలితాలలో అకాడమిక్ ఎక్సలెన్సు సాధించే అతికొద్ది కళాశాలలో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ఒకటి అని అన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి ,అన్ని ఇంజనీరింగ్ బ్రాంచ్ విభాగాధిపతులు విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.



# ఎన్నికల విధులు పకడ్బందిగా నిర్వహించాలి

### తహశీల్దార్ లు,ఎం.పి.డి.ఓలు,పలు అధికారుల సమావేశంలో అదనపు కలెక్టర్(రెవిన్యూ),కల్లూరు ఆర్.డి.ఓ, ఏ.ఆర్.ఓ మదుసూధన్ నాయక్





**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్,ఎం.ఎల్.సి ఎన్నికల దృష్ట్యా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ),కల్లూరు ఆర్ డి ఓ.ఏ ఆర్ ఓ మదుసూధన్ నాయక్ బుధవారం నియోజకవర్గంలోని సత్తుపల్లి తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. కల్లూరు ఆర్ డి ఓ. ఏ ఆర్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా కల్లూరు డివిజన్ సందర్శనకు వచ్చిన మదుసుధన్ నాయక్ కు అధికారులు ఘన స్వాగతం పలికారు.అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ఆల్ పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పార్లమెంటు , ఎం.ఎల్.సి ఎన్నికల కార్యక్రమాలు వివరించారు.అదేవిధంగా మండలాల తహశీల్దార్,లు డిప్యూటీ తహశీల్దార్లు , రెవెన్యూ సిబ్బందితో సమావేశమై పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి తమ, తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఎం పి డి ఓ లు, మున్సిపల్ కమిషనర్ ,సెక్టార్ ఆఫీసర్, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి అధికారులతో సమావేశమై ఎన్నికల ప్రవర్తన నియమావళి పటిష్టంగా అమలు అయ్యేలా చూడాలని, ఎన్నికల సందర్భంగా మద్యం, డబ్బు, తదితర అక్రమాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. ప్రజలందరూ సీ విజిల్ ,ఓటర్ హెల్ప్ లైన్ యాప్ లు డౌన్ లోడ్ చేసుకుని వాటి ప్రాముఖ్యత వివరించి ప్రజలు వాటిని సరైన రీతిలో ఉపయోగించుకునేలా చూడాలని సూచించారు.అనంతరం జ్యోతి నిలయం నందు స్ట్రాంగ్ రూమ్ ని పరిశీలించారు. అదనపు కలెక్టర్ వెంట తహశీల్దార్లు యోగీశ్వర్ సత్తుపల్లి, ఎం ఎ రాజు వేంసూరు,జి ప్రతాప్ పెనుబల్లి, పి సాంబ శివుడు కల్లూరు, వి.రవికుమార్ తల్లాడ, పట్టణ సి.ఐ కిరణ్ తదితరులున్నారు.

# మంత్రి శ్రీనివాసరెడ్డి ని కలిసిన హనుమంతరావు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావు కలిశారు. బుధవారం హైద్రాబాద్ లో మంత్రి నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలు విషయాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.అదే విధంగా నామినేటేడ్ పోస్టులలో టీడీపీ కి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అభివృద్ధి కి సంబంధించిన విషయాల ను నేలకొండపల్లి మండలం లోని బైరవునిపల్లి కి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కోరినట్లు పేర్కొన్నారు.

# 18న లోకసభ ఎన్నికల నోటిఫికేషన్ 25 వరకు నామినేషన్ల స్వీకరణ

### 26 న నామినేషన్ల స్ర్కూటిని... జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి పి గౌతమ్



**ఖమ్మం, సూర్య బ్యూరో ఏప్రిల్ 3:**

ఈ నెల 18న లోకసభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుందని, ఈనెల 25 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి లోకసభ ఎన్నికల ఏర్పాట్లపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ 26న నామినేషన్ల స్ర్కూటిని ఉంటుందని అన్నారు. నూతన కలెక్టరేట్ లో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసి, నామినేషన్ ఫారాలు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. పోటీచేసే అభ్యర్థి దేశంలో ఎక్కడైనా ఓటరుగా నమోదయివుండాలని, ప్రపోజర్లు ఆయా నియోజకవర్గంలో ఓటర్లుగా నమోదై ఉండాలన్నారు. ఓటరు జాబితాలో ఓటరుగా నమోదైనది, లేనిదీ తనిఖీ చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 14 వరకు ఓటరుగా నమోదుకు అవకాశం ఉన్నప్పటికీ, ఆలస్యం చేయక వెంటనే నమోదులు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 5న 52987 ఎపిక్ కార్డులు పంపిణీ చేసినట్లు, 54866 కార్డులు ప్రింటింగ్ కొరకు ఇచ్చినట్లు ఆయన అన్నారు. జిల్లాలోని 1459 పోలింగ్ కేంద్రాలన్నిటిలో అన్ని కనీస సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టామన్నారు. కనీస సౌకర్యాల కల్పనతో పాఠశాలలు బాగుపడతాయన్నారు. 600 పోలింగ్ కేంద్రాల్లో బాత్ రూమ్ కమ్ టాయిలెట్ల నిర్మాణం చేపట్టినట్లు ఆయన అన్నారు. తీవ్ర ఎండల దృష్ట్యా త్రాగునీరు, నీడకు ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ జారీకి చర్యలు చేపడతామన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. 3620 మంది పీవో ఏపీవో లకు శిక్షణ ఇచ్చినట్లు, ఇవిఎం ల నిర్వహణపై హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చామన్నారు. శిక్షణా కేంద్రంలోని పోస్టల్ బ్యాలెట్లు, ఇడిసి లు ఎన్నికల విధుల సిబ్బంది నుండి తీసుకున్నట్లు ఆయన అన్నారు. ఏప్రిల్ చివరి వారంలో రెండో శిక్షణా ఏర్పాటుచేయనున్నట్లు ఆయన అన్నారు. ఇవిఎం ల మొదటి విడత ర్యా%శీ%డమైజేషన్ ద్వారా ఏ ఏ సెగ్మెంట్ ఏ ఇవిఎం లు వెళ్ళాలో ఆన్లైన్ ద్వారా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి చేశామన్నారు. శిక్షణా, అవగాహన కార్యక్రమాల నిర్వహణకు 146 ఇవిఎంల కేటాయింపు చేశామన్నారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సి-విజిల్, టోల్ ఫ్రీ 1950 పై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, జిల్లాలో 12 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 15 ఎస్ఎస్టీ, 15 ఎఫ్ఎస్టీ, పోలీసుల ద్వారా ముమ్మర తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 54 కేసులు నమోదుచేసినట్లు, 359 లీటర్ల మద్యం, ఒక కిలో గంజాయి , 77 లక్షల 10 వేల నగదు సీజ్ చేసినట్లు తెలిపారు. 50 వేలకు పైబడి నగదుతో ప్రయాణిస్తున్నప్పుడు సంబంధిత నగదు డాక్యుమెంట్లు వెంట ఉండాలన్నారు. జిల్లాలో ఎటువంటి లా అండ్ ఆర్డర్ ఫిర్యాదులు రాలేదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, డిపిఆర్వో ఎం.ఏ. గౌస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పన యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

### ఏప్రియల్ 15 లోగానే పనులు పూర్తి అయ్యేలా పకడ్బందీ కార్యాచరణ చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం, ఏప్రిల్ 3:**

పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన పనులు ఏప్రిల్ 15 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆర్ అండ్ బి, పీఆర్, విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ, మునిసిపల్ శాఖల ఇంజనీర్లు, మండల విద్యాధికారులు,అధికారులతో పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పనపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పన యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎల్ఇడి లైట్లు, గదికి కనీసం రెండు ఫ్యాన్ల ఏర్పాటు ఉండాలన్నారు. టాయిలెట్లు వాడుకలో ఉండి, రన్నింగ్ వాటర్ సదుపాయం ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రం బయట వీధి లైట్ల ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు వేరే వేరే వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెయింటింగ్ అవసరమున్నచోట, చేపట్టి పూర్తి చేయాలన్నారు. ఏప్రిల్ 23 నాటికి పాఠశాలలు సెలవు దినాలు ప్రారంభమవుతాయని, అప్పుడు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందుబాటులో ఉండరని, కావున ఏప్రిల్ 15 లోగానే పనులు పూర్తి అయ్యేలా పకడ్బందీ కార్యాచరణ చేయాలన్నారు. విద్యుద్దీకరణకు సంబంధించి, వ్రేలాడే వైర్లకు పైపింగ్ చేపట్టి నీట్ గా పనులు పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో కేవలం ఎన్నికల వసతుల్లాగా కాగా శాశ్వత ప్రాతిపదికన వసతుల కల్పన చేయాలన్నారు. వేసవి సెలవుల అనంతరం పిల్లలు పాఠశాలలకు వచ్చినప్పుడు, పాఠశాలల రూపురేఖలు చూసి సంతోష పడుతారని, పిల్లల నమోదులు పెరుగుతాయన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, డిఆర్డిఓ సన్యాసయ్య, జడ్పి సిఇఓ వినోద్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, ఆర్ అండ్ బి, పీఆర్, విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ, మునిసిపల్ శాఖల ఇంజనీర్లు, మండల విద్యాధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# సెలవులను సద్వినియోగం చేసుకోవాలి

## విద్యార్థులతో రచయిత రాంప్రసాద్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



వేసవి సెలవు దినాలను సద్వి నియోగం చేసుకోవాలని రచయిత రాంప్రసాద్ విద్యార్థులకు సూచించారు. పెనుబల్లి మండలం వియం బంజర్ గ్రామంలోని అరుణోదయ మెరిట్ స్కూల్ లో విద్యార్థులకు సెలవులు పట్ల పలు సూచనలు సలహాలు తెలియజేసారు. వచ్చే వేసవి సెలవు రోజులల్లో కేవలం విద్యార్థులు సెల్ ఫోన్లతో మాత్రమే కాలక్షేపం చేయకుండా స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ కోర్సులు నేర్చుకోవడం ద్వారా సెలవులను సద్విని యోగం చేసుకోవాలని కోరారు. వేసవిలోఎండల తీవ్రత దృష్ట్యా శీతల పానీయాలకు, జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని నిమ్మ రసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి సహజ పానీయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# వడదెబ్బకు వాడి పోతున్న ఉపాధి హామీ కూలీలు...

## వడదెబ్బ తగిలి ఉపాధి హామీ కూలీ అస్వస్థత...

## 43 శాతం ఉష్ణోగ్రత ఉన్న... కనీస సౌకర్యాలు సున్నా....



**చింతకాని :** మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన బోళ్ల శివ రావమ్మ 55 ఉపాధి హామీ పనికి వెళ్లి వడదెబ్బకు గురయ్యారు కుటుంబీకులు తెలిపిన వివరాలు మేరకు రోజు మాదిరిగానే బుధవారం ఉదయకాల సమయంలో ఉపాధి హామీ పనికి వెళ్లినటువంటి శివరామమ్మ పని చేసుకుని ఇంటికి వస్తున్న క్రమంలో వడదెబ్బ తాకి అస్వస్థతకు గురైందని వారు తెలిపారు దీంతో శివరావమ్మకు వాంతులు విరోచనాలు తో పాటు తీవ్రమైన జ్వరంతో ఉన్నారని కుటుంబీకులు తెలిపారు ఎండాకాలం అధికమైన ఎండలు ఉంటున్న కారణంగా అధికారులు తక్షణం స్పందించి ఉపాధి హామీ కూలీల ఆరోగ్య రీత్యా పని గంటల సమయాన్ని తగ్గించి ఉపాధి హామీ కూలీలను వడదెబ్బ పాడిన పడకుండా తగు చర్యలు తీసుకోవాలని కూలీలు కోరుతున్నారు పని జరిగే ప్రాంతంలో కనీస సౌకర్యాలు కూడా కరువయ్యా అని అన్నారు. పని జరిగిన ప్రాంతంలో ఎండ బారి నుండి కాపాడుకోవడం కోసం టార్పాలిన్ పట్టాలతో నీడ ఉండేలా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని త్రాగటానికి మంచినీరు తో పాటు మెడికల్ కిట్ ను కూడా ఏర్పాటు చేయాలని ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ (3) :**
మండలంలో యాసంగి 2023-24 కి సంబంధించి 8 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని మండల వ్యవసాయాధికారిని రామడుగు వాణి తెలియజేశారు . మండలంలోని నరసింహులగూడెం ,కొత్తూరు, పాలేరు ,జక్కేపల్లి, జుజ్జులరావుపేట ,జీళ్ళ చెరువు ,చేగొమ్మ తదితర గ్రామాలలో ధాన్యము కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయని , రైతులు తేమశాతం 17 % లోగా ఉండే ధాన్యాన్ని తీసుకువచ్చి నట్లయితే, ఈ కోనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని తీసుకుంటారని , రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోగలరని కూసుమంచి మండల వ్యవసాయ అధికారిని రామడుగు వాణి సూచించారు.



# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా స్నాతకోత్సవం..

**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్..**
ఖమ్మం మామిళ్ళ గూడెం లో గల శ్రీ చైతన్య స్కూల్ నందు బుధవారం యూకేజీ మరియు ఐదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. దీనికి గాను పిల్లలు భవిష్యత్తులో ఇంకా మంచి,మంచి బహుమతులను అందుకోవాలని, వారి యొక్క తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని, పిల్లలందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని డైరెక్టర్ శ్రీవిద్య సందేశం ఇచ్చారు . అనంతరం పిల్లలందరూ ఆట పాటలతో చక్కటి నృత్య ప్రదర్శనతో అలరించారు. అనంతరం పిల్లలందరికీ పట్టాలు, ధృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య , ఏజీఎం చేతన్ , ప్రిన్సిపాల్ నీరజ, అకాడమీ ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ పార్వతి, ప్రీ ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ గౌతమి, డీన్ రామ్,ప్రైమరీ ఇన్చార్జి సుకన్య, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి గీత విద్యార్థినీ,విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనిలో గందరగోళం సృష్టిస్తున్న అధికారులు ..

## ఉపాధి హామీ పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలి..

## రోజుకి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్..

## 200 రోజులు అన్ని దినాలు కల్పించాలి...

## వ్యవసాయ కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి దాసరి మల్లయ్య..





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 3)మండలంలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను ప్రదేశాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బృందం పర్యటించింది.పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విపరీతమైన ఎండలు ఉన్నవి దృష్టిలో ఉంచుకొని పని ప్రదేశంలో టెంట్లు ఏర్పాటు చేయాలని,మంచి నీటి సౌకర్యం,ఓఆర్ఎస్ ప్యాకెట్స్ మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని,ప్రతి ఒక్కరికి 200 పని దినాలు కల్పించి కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి రూ 600చెల్లించాలని,గడ్డ పలుకులు,పారలు,తట్టలు ప్రభుత్వాన్ని అందించాలని డిమాండ్ చేశారు.పేస్లిప్ అందించడంతోపాటు వారం వారం బిల్లులను చెల్లించాలని ప్రజా పాలన గ్రామసభలో దరఖాస్తు చేసుకున్న 18 సంవత్సరాలు నిండిన అర్హులందరికీ సంవత్సరానికి రూ12000 వెంటనే చెల్లించాలని కూలీలందరికీ కూలి బంధు ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.ఒకరి గ్రూపులో నుండి మరొక గ్రూపులోకి మార్చటం గ్రూపులోకి మారుస్తూ ఉపాధి కార్మికుల్ని ఇబ్బందులు పెడుతున్న అధికారులు.పెరుగుతున్న నిత్యవసర సరుకులకు అనుకూలంగా వేతనాలు ఇవ్వకపోవడం ఉపాధి కార్మికులని ఇబ్బందులకి గురి చేస్తున్నాయి.కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా దెబ్బ తింటున్న ఉపాధి కార్మికులు,గతంలో ప్రభుత్వం 272 రూపాయలు ఇవ్వాల్సిన అవసరం ఉండేది.కానీ 100, 150 కంటే ఎక్కువ ఇచ్చే పరిస్థితి లేదు.కానీ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉపాధి కార్మికులకి కనీసం వేతనం రోజుకి 600 రూపాయలు ఇవ్వాలని 200 రోజులు పని కల్పించాలని పెద్ద ఎత్తున పోరాటాలుచేస్తే,పని ప్రదేశంలో కార్మికుల్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ.. మల్లయ్య ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోవటం వల్ల,అనేక అంశాల పైన పోరాటం చేయడం జరిగింది.దాని ఫలితంగా 2024 మార్చిలో 28 రూపాయలు పెంచి మొత్తం 300 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది.కానీ పెరిగిన వేతనం ఏదైతే ఉందో దానికి తగ్గట్టుగా పని భారాన్ని కూడా పెంచి,పెద్ద ఎత్తున ఉపాధి కార్మికుల్ని ఉపాధి పనికి దూరం చేసే పరిస్థితి ఉంది.ఈ ప్రభుత్వం అధికారులు తీసుకొస్తుంది అని,కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దారుణంగా బడ్జెట్లో ఉపాధి కార్మికులకి డబ్బులు కేటాయించకుండా ఉండటం పని కార్మికులకు దూరం చేయటం ఇష్టమైతే చేయండి కష్టమైతే మానేయండి అనే రీతిలో,కార్మికుల పైన భారాలను మోపుతున్న మోడీ ప్రభుత్వం రెండు ఫోటోలు అంటూ మూడు ఫుటోవులు అనటం పని ప్రదేశంలో పని కూడా చేయకుండా ఫోటోలు కే పరిమితం చేస్తూ పనిచేయట్లేదు అని చెప్పి కొలత ప్రకారం చేయట్లేదని ఇస్తున్న వేతనాలను తగ్గించి దారుణంగా ఉపాధి కార్మికులని నష్టపెడుతున్న ప్రభుత్వం కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ధరలు విపరీతంగా పెంచుతూ జిఎస్టి పేరుతో కార్మికుల్ని దారుణంగా దెబ్బతీస్తుందని,అంతేకాదు ఇవాళ దేశంలో కులాల తోటి మతాలతోటి రెచ్చగొట్టి కార్మికుల యొక్క నిత్యవసర సరుకులు కొనుక్కొనే పరిస్థితి లేదు దారుణంగా ధరలు పెంచుతూ కులాలు మతాల తోటి కొట్టుకు చావండి అనే నినాదాన్ని తీసుకొస్తున్న మోడీ ప్రభుత్వం రానన్న కాలంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్మికులందరూ కూడా కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించే విధంగా కార్మికులు,తెలంగాణ ప్రజలు ఏకం కావలసిన అవసరం ఎంతైనా ఉందని వ్యవసాయ కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి దాసరి మల్లయ్య కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్,పచ్చిపాల నరసయ్య,దాసరి సైదులు,బానోత్ శంకర్,జ్యోతి,సరోజిని,వీరలాల్ ,ఉపాధి హామీ మెట్లు కూలీలు పాల్గొన్నారు



# ఎండల తీవ్రత దృశ్యా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

**- మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన.**
**- అవసమైతే తప్ప బయటకు రావద్దు,**
**- వీలైనంత వరకు ఇంట్లోనే ఉండండి**
**-ఎవరైనా ఎండ దెబ్బకు గురైతే 108 కి కాల్ చేయండి**



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్) - ఎండల తీవ్రత దృశ్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన సూచించారు. వడ దెబ్బ నివారణకు ప్రతిఒక్కరు వైద్య ఆరోగ్య శాఖ సూచనలను పాటించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండాకాలంలో సరిపడా ద్రవాలు తీసుకోవడం మంచిదని దాహం వేయకపోయినా, వీలైనప్పుడల్లా తగినంత నీరు త్రాగాలని, దాహం డీహైడ్రేషన్ కి మంచి సూచిక కాదని పేర్కొన్నారు. ప్రయాణించేటప్పుడు తాగునీరు వెంట తీసుకెళ్లాలని, ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓ.ఆర్.ఎస్) ఉపయోగించాలని, నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు వంటి ఇంట్లో తయారుచేసిన పానీయాలను కొద్దిగా ఉప్పు కలిపి త్రాగాలని అన్నారు. కాటన్ దుస్తులను ధరించాలని, సూర్యరశ్మి నేరుగా బహిర్గతమయ్యే సమయంలో గొడుగు, తలకు టోపీ, టవల్ , ఇతర సాంప్రదాయ తలపాగాను ఉపయోగించాలని సూచించారు. వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలని, చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, ఆరుబయట పనిచేసే వ్యక్తులు, మానసిక వ్యాధి ఉన్న వ్యక్తులు, శారీరకంగా అనారోగ్యంతో ఉన్న వ్యక్తులు, ముఖ్యంగా గుండె జబ్బులు లేదా అధిక రక్తపోటు ఉన్నవారు చల్లటి వాతావరణం నుండి వేడి వాతావరణానికి వచ్చే వ్యక్తులు వడగాలుల సమయంలో బయట వారి శరీరాలు వేడికి అలవాటు పడటానికి ఒక వారం సమయం పడుతుందని, దీనికోసం పుష్కలంగా నీరు త్రాగాలని ,వీలైనంత వరకు చల్లటి ప్రాంతంలో ఉండేలా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12:00 నుండి 03:00 గంటల మధ్య ఎండలో బయటకు రాకుండా ఉండాలని, మధ్యాహ్నం బయట ఉన్నప్పుడు శారీరక కష్టంతో కూడిన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, అధిక శరీర ఉష్ణోగ్రత మరియు ఏదైనా అపస్మారక, గందరగోళం, లేదా చెమటలు పట్టకపోవడం ఎవరిలోనైనా కనిపిస్తే వెంటనే 108 కి ఫోన్ చేసి సరైన సమయంలో వైద్య సహాయం పొందాలి అని కోరారు.

## బాధ్యతలు స్వీకరించిన బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్న్యూస్) - బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బార్ అధ్యక్షుడుగా లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా తోట మల్లేశ్వరరావు, జనరల్ సెక్రటరీగా ఎమ్మెస్సార్ రవిచంద్ర, జాయింట్ సెక్రటరీగా సందుపట్ల ప్రవీణ్, ట్రెజరర్గా అరకల కరుణాకర్, లైబ్రరీ సెక్రెటరీగా ఎండీ.సాధిక్పాష, గేమ్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా దూదిపాల రవికుమార్, లేడీ రెప్రజెంటేటివ్గా నల్లమల ప్రతిభ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు అవకాశం కలిగించిన సీనియర్, మహిళ, జూనియర్ న్యాయవాదులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు ఈ అవకాశం కల్పించినందుకు బాధ్యతతో బార్ అభివృద్ధికి సమిష్టిగా పాటు పడతానని తెలియజేశారు.

### మాజీ జడ్పీటీసీని పరామర్శించిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి



సారపాక, సూర్య (మేజర్న్యూస్) - తీవ్ర జ్వరంతో బాధపడుతున్న మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ంధీని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ బుధవారం పరామర్శించారు. గాంధీ నివాసానికి వెళ్లిన బలరామ్నాయక్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పరామర్శకు వచ్చిన బలరామ్నుయక్కు గాంధీ అనుచరులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రాయి పాపయ్య లక్ష్మీదేవి పండగ

గుండాల, సూర్య (మేజర్న్యూస్) - నాయకపోడు కుల దైవం రాయిపాపయ్య లక్ష్మిదేవి పండగ బుధవారం మండల కేంద్రంలో ప్రారంభమైంది. గురు, శుక్రవారాల వరకు ఈ పండగ ఆదివాసి నాయకపోడు సాంప్రదాయాల నడుమ ఘనంగా నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రాయి పాపయ్య లక్ష్మీదేవి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల మండల ఆదివాసీ నాయకపోడు కులసంఘం అధ్యక్షులు, నిర్వాహకులు చేబోతు రంజితకుమార్, దబ్బ గిరిబాబు, దేవిరెడ్డి సీతారాములు, గోవింద నర్సింహారావు, సింగం కుమార్, చేబోతు రవి, చేబోతు రాజు, దబ్బ శోభన్ బాబు, దేవిరెడ్డి వీరకుమార్, గోవింద బుజ్జిబాబు, చేబోతు రాజబాబు, చేబోతు రమేష్, దబ్బ దేవేందర్, పాండ్ల నగేష్, మేకల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



## వేసవి సెలవులు ముగిసేలోగా పాఠశాల్లో మరమత్తులు పూర్తి చేయాలి



**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా**

కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) - వేసవి సెలవులు ముగిసేలోగా జిల్లాలోని అయా పాఠశాలల్లో మరమ్మతు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పడిన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఏర్పాటు, పనులు చేయించే విధానంపై బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశమందిరంలో డిఆర్డిఓ విద్యచందనతో కలిసి నీటిపారుదల, పంచాయతీరాజ్, అర్అండ్బీ, మున్సిపల్, పీఎస్ఈడబ్ల్యూఐడీసీ, ఈఈలతో వీడియోకాన్ఫిరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 697 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు ద్వారా మంజూరు అయిన పనులు అన్నిటికి వారం రోజుల్లో అంచనా వెయ్యం కు సంబంధించిన ప్రణాళికలను అన్ని శాఖల సమన్వయంతో సమర్పించాలని ఆదేశించారు. ప్రతి పని ఎప్పుడు మొదలు పెడతారు ఎప్పటికీ పూర్తి అవుతుందో ఖచ్చితమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మే 31 లోగా మంజూరైన ప్రతి పనిపూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మొదటి దశలో రాగల 15 రోజుల్లో ఎన్నికల పోలింగ్ కేంద్రాలు ఉన్న పాఠశాలలో ఎలక్ట్రికల్, త్రాగునీరు, టాయిలెట్ మొదలగు పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పని మొదలుపెట్టేముందు పూర్తి అయిన తర్వాత ఫొటోస్ ఆప్లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాతీయ బ్యాంకులలో కమిటీల ఖాతాలు తెరిపించాలన్నారు. ప్రతిరోజు పనుల పురోగతిపై నివేదికలు అందజేయాలన్నారు. అధిక ఉష్ణోగ్రతల దృశ్య రానున్న 2 నెలలు అత్యవసరమైతే తప్ప సెలవులపై వెళ్లరాదని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో తాగునీటి లభ్యతను అంచనా వేసి శనివారంలోగా నివేదికలను అందజేయాలని ఆదేశించారు. జనసాంద్రత ఎక్కువ ఉన్న ప్రదేశంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని. రానున్న రోజుల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లు చేయాలనికలెక్టర్ అధికారులు ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, విద్యశాఖ అధికారి వెంకటేశ్వరచారి, ఆర్ అండ్ బి, మున్సిపల్, ట్రైబల్ వెల్ఫేర్ డిఈ నాగేశ్వరరావు, రవికుమార్, మెప్మా పిడి రాజేష్, డిపిఎం సిర్ప్ నాగజ్యోతి, రంగారావు, అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంఈఓలు, డీఈలు, ఏఈలు, ఏపిఎంలు, విఓ అధ్యక్షురాలు, మండల సమాఖ్య ప్రెసిడెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర చెక్ పోస్టు వద్ద సీఐ తనిఖీలు



బూర్గంపాడు, సూర్య (మేజర్న్యూస్) - మండల కేంద్రమైన బూర్గంపాడు శివారులోని వేలేరు వద్ద అంతరాష్ట్ర చెకోపోస్టును పాల్వంచ సీఐ వినయ్కుమార్ బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెక్పోస్టు వద్ద రికార్డులు పరిశీలించి వచ్చి పోయే వాహనాలను తనిఖీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా మద్యం, నగదు అక్రమంగా తరలించినట్లయితే వాటిని స్వాధీనంచేసుకోవడం జరుగుతుందని, రూ.50వేల నగదుకు మించి తీసుకువెళ్లకూడదని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. చెక్ పోస్టు వద్ద సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఇదిలా ఉండగా పోలీసుశాఖలో ఓ ఉద్యోగి చెక్ పోస్టు వద్ద మద్యం సేవించి విధులు నిర్వహిస్తున్నట్లు పలు పత్రికల్లో వార్తలు రావడంతో ఈ ఘటనపై సీఐ ఆరాతీసినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగభిక్షం, చెక్ పోస్టు డ్యూటీ ఎస్సై ఏసోబు, సిబ్బంది పాల్గొన్నారు.

## టిబిజికెఎస్ నుండి ఏఐటియుసిలోకి పలువురి చేరికలు

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) - కార్పొరేట్ సివిల్ డిపార్ట్మెంట్ టిజిబికేఎస్ పిట్ సెక్రెటరీ గులాం రబ్బానిపాషా, కె.ఆశాలు, ఎస్.కె.రెహమాన్అలీ, ఎన్.రాజయ్య, హెచ్.రామ్శంకర్, ఏం.రాములు, వి.కృష్ణ, వి.ముత్తయ్య తదితరులు ఏఐటియుసి యూనియన్ బుధవారం చేరారు. ఎఐటియుసి సిద్ధాంతాలు నచ్చి యూనియన్ సలహాదారులు డి.శేషయ్య, సెంట్రల్ కార్యదర్శి, వంగ వెంకట్, వైస్ ప్రెసిడెంట్ క్రిస్టోఫర్, రమణమూర్తి సమక్షంలో ఏఐటియుసి యూనియన్లో చేరడంతో వారికి ఏఐటియూసి కండువాలు కప్పి హృదయపూర్వకంగా ఆహ్వానించారు. మీకు ఏ సమస్య వచ్చినా ఏఐటీయూసీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాము, రమేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# సర్క్యులర్స్, పర్ఫార్మెన్స్ రిపోర్ట్స్, నోటిఫికేషన్స్ వెబ్‌సైట్‌లో ఉంచాలి

**– సి.కా.ఎం. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు,**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి సంస్థ విడుదల చేసే సర్క్యులర్స్, పర్ఫార్మెన్స్ రిపోర్ట్స్, నోటిఫికేషన్స్ సింగరేణి వెబ్ సైట్ లో ఉంచాలని ఎస్ఓటు డైరెక్టర్ (పా) వరప్రసాద్‌కి సిఐటియు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసరావు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో రిక్రూట్మెంట్ ప్రక్రియలో యువత ఎక్కువగా ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగంలో చేరారని, యాజమాన్యం విడుదల చేసే వాటిని కార్మికులకు ఉపయోగపడేలా వెబ్‌సైట్ అందుబాటులో ఉంచడం ద్వారా ఉద్యోగస్తులు వినియోగించుకుంటారని పేర్కొన్నారు. కార్మికులకు వచ్చే వివిధ రకాల సందేహాలను మరియు ఇండస్ట్రీయల్ ప్రాబ్లమ్స్ నివృత్తి చేసుకుంటారని అన్నారు. తమకు, సంస్థకు సంబంధించిన వివరాలను తెలుసుకోవడం ద్వారా ఉద్యోగుల ఉజ్వల భవిష్యత్తుకు, సింగరేణి సంస్థ మనుగడకు ఈ రకంగా వెబ్ సైట్ ఎక్కువగా ఉపయోగపడుతోందని తెలిపారు. ఈ మధ్యకాలంలో ఉదాహరణకు యాజమాన్యం విడుదల చేసిన నోటిఫికేషన్లు, పరీక్షలు నిర్వహించే విధానంలో, పరీక్షలు వ్రాసుకొటకు నో–అబ్జెక్షన్ సర్టిఫికెట్‌పై ఉన్న అనేకమైన సందేహాలు కార్మికులలో కొనియాడాయని అన్నారు. ఉద్యోగస్తులు సంస్థకు సంబంధించిన విషయాలను తెలుసుకోవడం ద్వారా సింగరేణి సంస్థ మరింత అభివృద్ధి చెందుతుందని, సంస్థ మనుగడ ముందుకు కొనసాగుతోందని, ఉద్యోగస్తులు విజ్ఞానం మరింత అభివృద్ధి చెందుతోందని సంస్థ ఇతర సంస్థల కంటే బేష్‌గా ఉంటుందన్నారు. సంస్థపై అపారమైన నమ్మకం, విశ్వాసం ఉద్యోగులకు కలుగుతోందని తెలిపారు. మా వినతిపత్రాన్ని యాజమాన్యం సహృదయంతో స్వీకరిస్తుదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ – సిఐటియుగా భావిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా అధ్యక్ష కార్యదర్శులు జి.రాజారావు, విజయగిరి శ్రీనివాస్, వై.వెంకటేశ్వరరావు, కే.సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి పిట్ కమిటీని జిఎం శ్రీనివాస్‌కు పరిచయ చేసిన రజాక్.



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – ఐఎన్‌టీయుసి పీవీకే 5 పిట్ కమిటీని గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్‌కి యూనియన్ సెక్రటరీ జనరల్ జెనక్ ప్రసాద్ ఆదేశానుసారం కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో బుధవారం పరిచయం చేశారు. ఈ సందర్భంగా పిట్ సెక్రటరీగా చిలక రాజయ్య, పిట్ కమిటీ సభ్యులకు గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపినారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐఎన్ టీయుసి కమిటీ మెంబర్లు అందరు సేఫ్టీతో కూడిన ప్రొడక్షన్ తీయడంలో సహాయసహకారాలు అందించాలని కోరినారు. వైస్ ప్రెసిడెంట్ రజాక్ పిట్ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపినారు. అదేవిదంగా వారు మాట్లాడుతూ ఐఎన్‌టీయుసి కమిటీ సభ్యులు కార్మికుల సంక్షేమం కోసం, గని ఉత్పత్తి, రక్షణ విషయంలో కలసి కట్టుగా పని చేసి గని మంచి పేరు తేవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ కాల్వ నాగభూషణం, చిలక రాజయ్య పిట్ సెక్రటరీ, వల్లలా సాంబమూర్తి, గట్టు శ్రీనివాస్, వై.శంకర్, బాలు, సూరిబాబు, సీతారాం, శంకర్, సవీర్, రామ్మోహన్, సంపత్, వేణుగోపాల్, శ్యామ్, పోశం శ్రీనివాస్, సత్తార్, గోపు కుమార్, మోహన్‌పూల్‌సింగ్, జానిమియా, ప్రభాకర్, నామాల శ్రీనివాస్, లక్ష్మణ్, రామస్వామి, మల్లికార్జున్, రాజకుమార్, అధికారులు పిట్ ఇంజనీర్ శ్రీనివాస్, యాక్టింగ్ ఎస్వో కిషోర్, అసిస్టెంట్ మేనేజర్ అనిల్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కూనంనేని చొరవతో ఈద్గా ఖబ్రిస్థాన్‌లకు రంజాన్ నిధులు



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – రంజాన్ పండుగను పురస్కరించుకొని శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సూచన మేరకు, జిల్లా సిపిఐ రథసారథి సాబీర్‌పాషా చొరవతో రామవరం ఖబ్రిస్థాన్‌లో 2–ఇంక్లైన్ గ్రామపంచాయతీ సౌజన్యంతో కార్యదర్శి నర్మదా సహకారంతో సమాధుల మధ్యలో జంగల్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, స్థానిక కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, మునిగడప పద్మ, భూక్యా శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ద్వారా ఈద్గాహ్‌లో ముస్లిం సోదరులు ఈద్ నమాజ్ జరుపుకొనుటకు కావాల్సిన అన్ని సదుపాయాలు సమకూర్చే కార్యక్రమం ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమాన్ని సందర్శించి రామవరం సున్ని జమాత్, మదీనా మస్జిద్ అధ్యక్షులు ఉస్మాన్ పాషా 2–ఇంక్లైన్ గ్రామపంచాయతీ, మునిపాలిటీ వారికి రామవరం ముస్లిం సోదరుల తరుపున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు, మదీనా మస్జిద్ అధ్యక్షులు ఉస్మాన్‌పాషా మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా, కులమత వర్గ విభేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ కొత్తగూడెం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న శాసనసభ్యులు కూనంనేనికి, ఎక్కడ కష్టం వచ్చిన నేనున్నానని ముందుకు వచ్చే సాబీర్ పాషాకి రామవరం ముస్లిం సోదరుల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ నాయకులు అంకుష్, మస్జిద్ కమిటీ సభ్యులు మొహమ్మద్, అసద్, మౌలానా, యాకుబ్ పాషా, అలీమ్, ఇక్బల్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం కోర్టులో ఐపి దాఖలు

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – భద్రాచలంకి చెందిన ప్రముఖ వ్యాపారి ద్వారక సాయి డిపార్ట్మెంటల్ స్టోర్ యజమాని వనమా సుబ్బారావు భద్రాచలంకి చెందిన గౌతమి స్పైస్, 45 మందిపై కొత్తగూడెం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు రూ.1.52 కోట్లకు ఐ.పి దాఖలు చేసినారు. ఐ. పి నెంబర్ 6/2024. ఇట్టి పిటిషనర్ తరుపున భద్రాచలానికి చెందిన ప్రముఖ న్యాయవాది ముత్యాల రామచంద్రయ్య (కిషోర్) ద్వారా ఐపి దాఖలు చేయడం జరిగింది.–



# విజయవంతంగా వార్షికోత్సవం

## -ఆటపాటలతో ఉత్సాహంగా విద్యార్థులు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండల కేంద్రంలోని సింగారెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం విజయవంతంగా నిర్వహించారు.బుధవారం జరిగిన వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు, ఆటా,పాటలతో సందడి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అకాడమీ మానిటరింగ్ అధికారి కె.రవికుమార్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం విద్య కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. కార్పోరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన జరుగుతుందని అన్నారు.విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు చేర్పించి వారి భవిష్యత్ ను తీర్చిదిద్దాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ ఏడీ




బోడేపూడి శ్రీనివాసరావు,స్కూల్ కాంప్లెక్స్ 'హెచ్యం జీ.రమేష్, చైర్మన్ బత్తుల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కమిషనరేట్లో పట్టుబడిన 230 కిలోల గంజాయి దహనం

ఖమ్మం సూర్య బ్యూరో

వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నేతృత్వంలో బుధవారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన, సీజ్ చేసిన 230 కిలోల ఎండు గంజాయిని పోలీస్ కమిషనర్ పర్యవేక్షణలో పోలీస్ ఫైరింగ్ రెంజ్ మంచుకొండ అటవీ ప్రాంతంలో నిర్వీర్యం చేశారు.ఖమ్మం వన్ టౌన్ ,తల్లాడ , వైరా పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 13 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసినట్లు అడిషనల్ డిసిపి నరేష్ కుమార్ తెలిపారు. జిల్లాలో ఠాణాల్లో నిల్వ ఉన్న గంజాయి సరకును కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వీర్యం చేశామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్, ఏసీపీ సాంబరాజు , టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లయ్య, సిఐ



స్వామి, రఘునాథపాలెం సిఐ శ్రీహరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విజయ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఆవిష్కార్ 2024..




కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)...

తనికెళ్ల,అమ్మపాలెం గ్రామాల సమీపంలోని ఉన్న విజయ ఇంజనీరింగ్ కళాశాల నందు ఆవిష్కార్-2024,నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపోజియం మరియు కల్చరల్ మీట్ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా ఆవిష్కరించారు.రెండ్రోజుల నిర్వహించే కార్యక్రమానికి ముందుగా జ్యోతిప్రజ్వలన చైర్మన్,వైస్ చైర్మన్ పారుపల్లి.ఉషా కిరణ్,విజలక్ష్మి ,ప్రొఫెసర్ ఎస్. తార కళ్యాణి, డైరెక్టర్ ఎకడమిక్ ఆడిట్ సెల్, జేఎన్టీయూహెచ్ ముఖ్యఅతిథిగా హాజరై నిర్వహించారు.ప్రొఫెసర్ గంట రమేష్ , నివాస్ పిసిఎస్ ఇన్ఫోసిస్, దినేష్ డిఆర్ఎం టాస్క్ , ప్రిన్సిపాల్ జ్యోతి ప్రజ్వలన చేసి ఆవిష్కార్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కళాశాల చైర్మన్ శ్రీ పి. ఉషాకిరణ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి టెక్నికల్ ఈవెంట్స్ విద్యార్థులలో కాంపిటీషన్ స్పిరిట్ ని పెంపొందిస్తాయి,తమలో ఉన్న స్కిల్స్ ని,టాలెంట్ ని,ఎగ్జిబిట్ చేసుకోవడానికి పోటీతత్వాన్ని పెంపొందించుకోవడానికి దోహదపడతాయి అని చెప్పారు. తమ కళాశాలలో విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పిస్తూ కళాశాల ప్రగతి పథంలో నడిపిస్తున్న ము అని చెప్పారు. వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులను, కళాశాల విద్యార్థులను అభినందించారు. ప్రొఫెసర్. తార కళ్యాణి ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ఇలాంటి టెక్నికల్ ఫెస్ విద్యార్థులలో ఉన్న ప్రతిభను ప్రదర్శించటానికి దోహదపడతాయి అని చెప్పారు. విద్యార్థులందరూ అన్ని కాంపిటీషన్స్ లో పాల్గొని తమలో ఉన్న ప్రతిభను కనపరచిన కోవాలి అని చెప్పారు.టైం కోసం వెయిట్ చేయకుండా ప్రతి ఒక్క అవకాశాన్ని సద్వినియోగ పరచుకొని సక్సెస్ని పొందాలి అని చెప్పారు. ప్రొఫెసర్ ఘంటా రమేష్ మాట్లాడుతూ ఈ కళాశాల అన్ని విధాలైన కోర్సులను ఒకే ప్రాంగణంలో అందిస్తూ, తనకి కళాశాల యాజమాన్యానికి ఉన్న అనుబంధాన్ని విద్యార్థి అందించటంలో యాజమాన్యానికి ఉన్న నిబద్ధతని తెలియజేశారు. విద్యార్థులు కళాశాలలో ఉన్న వసతులను సద్వినియోగ పరచుకొని తమ నైపుణ్యాలను ప్రదర్శించు కొన్ని మంచి ఫలితాలను రాబట్టాలని ఆకాంక్షించారు.కార్యక్రమలో పాల్గొన్న విద్యార్థులకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉత్తమ ఫలితాలను కనబరిచిన విద్యార్థులను సత్కరించి అభినందించారు. ప్రొఫెసర్ తార కళ్యాణ్ నివాస్, దినేష్ శాలువాలతో సత్కరించారు.మొదటి రోజు లో భాగంగా పీపీటీ లు, క్విజ్, జామ్, డిబేట్ , స్పెల్బీ కోడి బకింగ్, వివిధ రకాలైన టెక్నికల్ ఈవెంట్స్ ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి. జాన్ బాబు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. చిన్నయ్య, డీన్ ఎక్మడ మిక్స్ డాక్టర్ శ్రీనివాసరావు డాక్టర్ ఆయుష తరుణం కోకన్వీనర్ వివిధ విభాగాల అధిపతులు, ఫ్యాకల్టీ, నాన్ టీచింగ్ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళ మృతి

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండల కేంద్రంలో మహిళ ఇంటి ముందు పడిపోవటంతో హస్పిటల్ కు తరలించారు.అప్పటికే మృతి చెందింది.వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రం కు చెందిన సుజాత (57) అనే మహిళ బుధవారం ఇంటి వద్ద పని చేసుకుంటూ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. కుటుంబ సభ్యులు గమనించి నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ కు తరలించారు.వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు.దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

# వివాహా వేడుకల్లో పాల్గొన్న పసుమర్తి :




కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ (3) :

పట్టణంలో సోమలింగ గారెడ్డి హాస్పిటల్ రోడ్డు లో మామిడాల సత్య నారాయణ కుమా రుడు చిరంజీవి ,మామిడాల నరసింహారావు , చిరంజీవి భాగ్యశ్రీ వివాహానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన నూతన వధూ వరులను ఆశీర్వాదించారు .ఈ కార్యక్రమంలో పసుమర్తి ప్రధాన అనుచరులు,కల్లూరు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు యాసా శ్రీకాంత్, లక్కినేని రమేష్ ,మేకల సాంబశివరావు, తోట సుబ్బారావు, బొల్లె పోగు రవి, గంగుల వెంకటేశ్వర్లు, పసుపులేటి శ్రీనివాసరావు, సయ్యద్ బాజీ, బొల్లం ఉపేందర్ గౌడ్, బొడ్డు తిరుపతిరావు గౌడ్ మరియు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రేపు కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన

ఖమ్మం:సూర్య మేజర్ న్యూస్



కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి గురువారం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి కూసుమంచి మండలంలో పర్యటిస్తారు. అనంతరం ఖమ్మం రూరల్లో, తర్వాత తిరుమలాయపాలెం, ఖమ్మం నగరం, కొణిజర్ల, కల్లూరు మండలాల్లో పర్యటిస్తారు. ఆయా మండలాల్లో పలు వివాహాలు, శుభకార్యక్రమాలకు హాజరవుతారు. ఈ కార్యక్రమాలకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు తరలివచ్చి జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# భానుడి భగభగలు





ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:
భానుడు భగభగలాడుతున్నాడు. బుధవారం ఏన్కూరు మండలంలో అత్యధికంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏప్రిల్ లో వేసవి తాపానికి ప్రజలు అల్లాడుతున్నారు. ఎండను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఏప్రిల్ నెల ప్రారంభం కావడంతో భగభగలాడుతున్న సూర్యుడు తన ప్రతాపాన్ని పెంచేశాడు. గత మూడు రోజుల నుంచి ఎండ తీవ్రరూపం దాల్చింది. పగటి పూట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఏన్కూర్ మండలంలో గతేడాది ఇదే సమయానికి పగటి పూట అత్యధికంగా 36 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా ఈ ఏడాది 39 డిగ్రీలకు చేరుకుంది. అత్యధిక ఉష్ణోగ్రతల వల్ల ఎండ సెగ తీవ్ర స్థాయిలో కనిపించింది. ఎండ ధాటికి తట్టుకోలేక మధ్యాహ్నం పూట రోడ్ల మీద జన సంచారం పలుచబడింది. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ రోడ్ల మీద జనం చాలా తక్కువగా కనిపించారు. అత్యవసర పనుల విషయంలో మినహాయించి మిగతా సందర్భాల్లో రోడ్ల మీదకు వచ్చేందుకు జనం జంకే పరిస్థితి ఏర్పడింది. మండలంలో కొన్నిచోట్ల మధ్యాహ్నం పూట నిర్మానుష్యంగా కనిపించాయి.ఎక్కువ ప్రమాదం ఎవరికంటే ఎండ సమయం లో బయట ఎక్కువగా తిరగడం వల్ల పిల్లల్లో ఎక్కువగా వడదెబ్బ తగిలే అవకాశం ఉందని వైద్యులు అంటున్నారు. చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు, క్రీడాకారులు, బాలింతలపై ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. దీర్ఘకాలిక వ్యాధులు, స్థూలకాయం ఉన్నవారు, మద్యం ఎక్కువగా తీసుకునే వారు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.జాగ్రత్తలు తప్పవంటున్న నిపుణులు ప్రజలు బయటకు తిరిగే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు, వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వడదెబ్బ వంటివి తగలకుండా నీటిని ఎక్కువగా తీసుకుంటూ సాధ్యమైనంత వరకు నీడలో ఉండాలని సూచిస్తున్నారు. వడదెబ్బ తగిలిన తర్వాత మళ్లీ ఎండలోకి వెళ్లకూడదని, చల్లని నీడలో విశ్రాంతి తీసుకోవాలని అంటున్నారు. బయట తిరిగే సమయంలో తలకు టోపీ పెట్టుకోవాలని, గొడుగు వాడాలని, రోజుకు ఐదు లీటర్లకు తగ్గకుండా నీరు తాగాలని, సమయానికి ఆహారం తీసుకోవాలని, ఉప్పు కలిపిన ద్రావాలు తాగాలని, శరీరంలో నీటి శాతాన్ని పెంచుకునేందుకు పుచ్చకాయ, కొబ్బరి నీళ్లు తాగాలని, వదులైన కాటన్ దుస్తులు ధరించాలని సూచిస్తున్నారు.

# మూడోసారి గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే మరింత అభివృద్ధికి కృషి చేస్తా

**-నామ ను గెలిపించి కేసీఆర్ కు అండగా నిలుద్దాం**
**-కాంగ్రెస్ పాలనలో ప్రజలు గోస పడుతున్నారు**
**-బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో నామ నాగేశ్వరరావు, తాతా మధు, వద్దిరాజు రవిచంద్ర, లింగాల కమలరాజ్, కొండబాల కోటేశ్వరరావు**



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):
మూడోసారి తనని గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే మరింత అభివృద్ధికి పాటుపడతానని ఖమ్మం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు అన్నారు బుధవారం మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత సాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపోయామని ఇప్పుడు ప్రజలు గోస పడుతున్నారు... వారి ఆలోచనలతో ఏకీభవించి, కసి తో పని చేసి, తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రజలు ఓట్లేసి ఇచ్చిన అధికారం వల్లనే రెండు సార్లు పార్లమెంట్ కు పోయి ప్రజల వాణిని, వారి గొంతుకగా వినిపించానని అన్నారు.నేను పార్లమెంట్ లో ఉన్నా ఎప్పుడూ జిల్లా ప్రజల ధ్యాసే ఉంటుందని అన్నారు. కష్ట కాలం లో నన్ను గెలిపించి, కేసీఆర్ కు అండగా ఉండాలని పేర్కొన్నారు.కేసీఆర్ ఆశీర్వాదం తో పార్లమెంట్ లో ఎన్నో సమస్యలపై గళం విప్పి, కేంద్రంపై పోరాడి, అనేకమైనవి సాధించానని చెప్పారు.కాంగ్రెస్, బీజేపీ నుంచి గెలిచిన తెలంగాణ ఎంపీలు ఏనాడు రాష్ట్రం గురించి మాట్లాడిన సందర్భం లేదన్నారు. తన కృషి వల్లనే జిల్లాలో రాష్ట్ర రహదారులు జాతీయ రహదారులుగా మారాయని, భద్రాచలం - కొవ్వూరు రైల్ కోసం 120 కి పైగా కేంద్రానికి లెటర్లు రాశానని, కేంద్ర మంత్రులను, అధికారులను పెద్ద ఎత్తున కలిసిన ఫలితంగా ఇవన్నీ సాధ్యమయ్యాయని అన్నారు. జిల్లా లో జరిగిన ప్రతి అభివృద్ధి లో నామ ముద్ర ఉంటుందని స్పష్టం చేశారు.10 ఏళ్లలో కేసీఆర్ దిశా నిర్దేశకత్వంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ అభివృద్ధిని సాధించిందని , వరి ఉత్పత్తి లో దేశంలోనే నెంబర్ వన్ ప్రగతి సాధించామని చెప్పారు. మాయ, మోసపు మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వల్ల ఈ నాలుగు నెలల కాలంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలన వస్తే ఎలా ఉంటాదో గతంలో కేసీఆర్ చెప్పినట్లే కాంగ్రెస్ పాలన జరుగుతుందని, కష్టాలకు విసిగిపోయిన ప్రజలు మార్పు కోరుతున్నారని అన్నారు.రైతు బిడ్డగా ప్రజల కష్టాలు దగ్గరగా కళ్లారా చూశాను... గత కాంగ్రెస్ పాలనలో కరెంట్, సాగు, తాగునీటి సమస్యలు తో పాటు అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఎప్పుడూ ధర్నాలు చేసే వారమని గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు అవే పరిస్థితులు దాపురించాయని అన్నారు.కష్ట కాలంలో పార్టీ అభ్యర్థుల గెలుపు ఎంతో అవసరమని, తనను మంచి మెజార్టీతో గెలిపించి, కేసీఆర్ కు అండగా నిలవాలని నామ నాగేశ్వరరావు కోరారు.



ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో నామను బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించాలని, బోనకల్ మండలం నుంచి మంచి మెజార్టీ తీసుకువచ్చేందుకు కృషి చేయాలని కోరారు. నామ గెలిస్తేనే తెలంగాణ ప్రజల హక్కులు కోసం, పెండింగ్ నిధులు, ప్రాజెక్టులు , ఇతర సమస్యలు సాధించడానికి,పార్లమెంట్ లో జిల్లా వాణి వినిపించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. నామ గెలిస్తేనే తెలంగాణ బిడ్డల ప్రయోజనాలు నెరవేరుతాయని మధు అన్నారు. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ ఉత్తమ పార్లమెంటేరియన్ నామ గెలుపు ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో అవసరమన్నారు. నామను గెలిపించి కేసీఆర్ కు అండగా ఉండాలన్నారు. ఏదో జరుగుతుందని ప్రజలు ఆశించి, కాంగ్రెస్ ను గెలిపించారని, అదే ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు కర్రు కాల్చి, వాత పెట్టబోతున్నారని అన్నారు. నామ గెలుపు ఒక మైలు రాయిగా నిలిచి పోతుందని అన్నారు.జడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్ మాట్లాడుతూ కష్టకాలంలో నామను మంచి మెజార్టీతో గెలిపించుకుని, కేసీఆర్ కు అండగా ఉండాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. అందరూ సమైఖ్య%శీ%గా కలిసి పని చేసి, నామ కు మెజార్టీ తీసుకురావాలన్నారు. పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బంధం శ్రీనివాసరావు, బాణోత్ కొండ, మోదుగుల నాగేశ్వరరావు, జంగా రవి, గద్దల వెంకటేశ్వర్లు, వేమూరి ప్రసాద్, కాకాని శ్రీనివాసరావు , తన్నీరు రవి, నామ సేవా సమితి నుంచి రాజేష్, కృష్ణ ప్రసాద్ తదితరులతో పాటు వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు ను పార్టీ కార్యకర్తలు శాలువతో సత్కరించి, తమ అభిమానం చాటుకున్నారు.

# మాజీ సర్పంచ్ గురిజాల ఝాన్సీ ని పరామర్శించిన ఎంపి నామ ....



సూర్య మేజర్ న్యూస్:
ఖమ్మంలోని సంకల్ప ఆస్పత్రిలో డెంగ్యూ వ్యాధికి చికిత్స పొందుతున్న చింత కాని మండలం లచ్చగూడెం సర్పంచ్ గురజాల ఝాన్సీ ని బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు మంగళవారం ఉదయం ఆస్పత్రిలో పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.డాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకునేలా మెరుగైన చికిత్స అందించాలని నామ డాక్టర్లను కోరారు.కార్యక్రమంలో చింతకాని జడ్పీటీసీ తిరుపతి కిషోర్, శ్రీయుతులు పొన్నం వెంకటేశ్వర్లు,వీరభద్రం,తన్నీరు రవి, చీకటి రాంబాబు, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మడిపల్లి భాస్కర్ గౌడ్......



చింతకాని సూర్య మేజర్ న్యూస్:-
చింతకాని గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ అడపా వెంక న్న-నాగమణి కుమా రుడు వివాహ కార్యక్రమానికి చింతకాని గ్రామ మాజీ సర్పంచ్, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో చింతకాని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ మజీద్ , మాజీ సర్పంచ్ బండి సైదేశ్వరరావు, షైక్ కాశీమ్, శ్రీనివాసరావు,తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు, మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలుగొన్నారు.

## పెసర,యాసంగి వరి పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు...



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)...
మండలంలోని పలుగ్రామాలలో సాగుచేసిన పెసర, వరి పంటలను పంటలను వైరా ఏడీఏ కరుణ శ్రీ ,కొణిజర్ల,వైరా మండల వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పంటలను బుధవారం ఆమె పరిశీలించారు.మండల కేంద్రంలో సుమారు 625 ఎకరాల యాసంగి పంటను బావులు,బోరు బావుల కిందసాగుచేసిన పంటను పరిశీలించారు.అనంతరం అమ్మపాలెం, చిన్నగోపతి గ్రామాలలో సాగుచేసిన పెసర పంటను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...వరికి మద్దతు ధరగా ప్రభుత్వం ప్రకటించింది ఫస్ట్ గ్రేడ్ రూ 2203,సాధారణ రకం రూ 2183 వడ్లు కొనటం జరుగుతుందని,ఈ ధర రైతుకు రావాలంటే లేహచ్చితంగా నాణ్యత ప్రమాణాలు ప్రతి రైతు పాటించాలని తేమ 17శాతం, చెత్త,తాలు,మట్టి పెల్లలు,రాళ్లు 1శాతం మించి ఉండకుండా చూసు కోవాలని,పి ఏ సి ఎస్ సొసైటీ వారు,డీసీఎంఎస్ వారు ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు సిద్దంగా ఉన్నారని నాణ్యత పరివ ణాలు పాటిస్తూ దళారులకు విక్రయించకుండా కేంద్రాలలో విక్రయించు కోవాలని ఏ డి ఏ కరుణ శ్రీ తెలిపారు.కార్యక్రమంలో ఏవో బాలాజీ, పవన్ కుమార్,ఏ ఈఓ లు శ్రీనివాసరావు,రైతులు పాల్గొన్నారు.

# చల్లా వెంకటేశ్వర్లు మృతి పార్టీకి తీరని లోటు..

– సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి.



చింతకాని సూర్య మేజర్ న్యూస్:– సిపిఐ సీనియర్ నాయకులు చల్లా వెంకటేశ్వర్లు మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి పేర్కొన్నారు. కోమట్ల గూడెం గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు చల్లా వెంకటేశ్వర్లు బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. వెంకటేశ్వర్లు మరణ వార్త తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి కోమట్ల గూడెం గ్రామంలో వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు పార్టీ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జునరావు, కార్యదర్శి వేముల జానకి రామయ్య, రామిరెడ్డి, బిక్కి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# క్రీడలతోనే స్నేహాభావం కలుగుతుంది

–క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

–గ్రామస్థాయికి క్రీడలను తీసుకురావడం అభినందనీయం

–టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి



కామేపల్లిసూర్య మేజర్ న్యూస్. క్రీడలతో స్నేహాభావంతో పాటు, సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పొన్నెకల్ గ్రామంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ యూత్, బోడేపూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాలుగు మండలాల క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని, యువత ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడను ఎంచుకొని ప్రతిభను కనపర్చాలన్నారు. జాతీయ క్రీడలను గ్రామ స్థాయి కి తీసుకురావడం అభినందనీయమన్నారు. క్రీడల్లో గెలుపోటములు సాధారణమని స్నేహాభావం తోనే ఆడాలన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సింహా రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, సొసైటీ ఛైర్మన్ జి. రాంబాబు, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, జిల్లా నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, దమ్మలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీపీ మాలోత్ నరీరాంనాయక్, మాజీ సర్పంచ్ మాలోత్ మున్నా నాయక్, నల్లమోతు వెంకటనర్సయ్య, కమిటీ సభ్యులు వల్లభనేని అశోక్, గోపికృష్ణ, మాలపోలు చంద్రశేఖర్, సునీల్, డి. ప్రేమ్, లింగరాజు, డి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థికి తీవ్ర గాయాలు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

పాఠశాలలో ఆటలు ఆడుతుండగా ప్రమాదవశాత్తు విద్యార్థికి తీవ్ర గాయాలైన ఘటన మండలం లో చోటు చేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.నేలకొండపల్లి మండలం లోని ఓ ప్రవేట్ పాఠశాల లో 8 వ తరగతి చదువుతున్న సందీప్ అనే విద్యార్థి బుధవారం పాఠశాలలో ఆటలు ఆడుతున్నారు.ఈ క్రమంలో ప్రమాదవశాత్తు పడిపోవటంతో చెయ్యి కి తీవ్ర గాయమైంది.వెంటనే స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకొచ్చి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

# గుండెపోటుతో గోవింద్రాల రేషన్ డీలర్ కిషన్ లాల్ మృతి

–నివాళులర్పించిన పలువురు రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు, డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.

కామేపల్లి మండల పరిధిలోని గోవింద్రాల గ్రామానికి చెందిన రేషన్ షాప్ డీలర్ లాకావత్ కిషన్ లాల్ (40) గుండెపోటుతో మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు స్థానికులు తెలిపిన మేరకు కిషన్ లాల్ తెల్లారుజామున గుండెపోటు కు గురి కావడంతో వైద్యశాలకు తరలించేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నం చేయగా అప్పటికే మృతి చెందాడు.మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన పార్థివదేహాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న, జిల్లా కార్యదర్శి భానోత్ నరసింహ నాయక్ సందర్శించి నివాళులర్పించారు. కిషన్ కుటుంబానికి అండగా ఉంటామని అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, పత్తే అహ్మద్, మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఎంపిటిసి సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, లాకావత్ సునీత, కామేపల్లి సొసైటీ ఛైర్మన్ రాంబాబు, మండల కాంగ్రెస్ నాయకులు డి సత్యనారాయణ, డి రామకృష్ణ, బావ్ సింగ్, డీలర్ల సంఘం మండల అధ్యక్షులు నాగప్రసాద్, కుమార్, ద్రౌపది, రవి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# అన్నకు తలకొరివి పెట్టిన చెల్లెళ్ళు

- అనారోగ్యంతో 85 ఏళ్ల వృద్ధుడు మృతి
- రెండు రోజులుగా ఇంటిలోనే మృతదేహం.
- అక్కరకు రాని లక్షల ఆస్థి
- దహన సంస్కారాలు చేసేందుకు సహకరించని కులస్థులు,ముందుకు రాని గ్రామస్థులు
- అన్నకు దహన సంస్కారాలు చేసిన చెల్లెళ్ళు





సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

తాను బ్రతికున్నప్పుడు లక్షల ఆస్తులను కూడబెట్టుకున్నాడు. పెళ్ళాం,పిల్లలు లేరు. ఉన్నన్ని రోజులు కులంతోటి ఉన్నాడు.తనువు చాలించాక కులం దగ్గరకు రాలేదు.రక్తం పంచుకుపుట్టిన తోడ బుట్టువులే దిక్కయ్యారు.అన్నకు అన్నీ తామై తలకొరివి పెట్టి అంతిమ వీడ్కోలు పలికారు. మండల పరిధిలోని కిష్టాపురం గ్రామానికి చెందిన జల్లి ముత్యాలు(80) గత రెండు రోజుల క్రితం తన ఇంట్లో అనారోగ్యంతో మృతి చెందాడు.ముత్యాలుకు కట్టుకున్న భార్య లేదు, రక్తం పంచుకున్న బిడ్డలు లేరు. దహన సంస్కారాలు చేసేందుకు తోటి కులస్థులు సహకరించలేదు.గ్రామస్థులు ముందుకు రాలేదు.చేసేది లేక ఇద్దరు చెల్లెళ్ళు నడుం బిగించి అన్నకు దహన సంస్కారాలు చేసి ఘనంగా వీడ్కోలు పలికారు.

**అమానుషం అక్కరకు రాని లక్షల ఆస్తి– దహన సంస్కారాలకు డబ్బులడిగిన కులం**

ముత్యాలు కు రూ.40 లక్షలు విలువ చేసే స్థిరాస్తి ఉంది. కానీ తన అంత్యక్రియలు చేసేందుకు ఒక్కరూ లేరు. కుల పెద్దలు అంత్యక్రియలు చెయ్యాలంటే కొంత నగదు చెల్లించాలని డిమాండ్ చేయడంతో ,వేరే దారలేక మృతుడు జల్లి ముత్యాలు తోడపుట్టిన ఇద్దరు చెల్లెళ్ళు బుచ్చమ్మ,ఎల్లమ్మలు దహన సంస్కారాలు చేశారు. అంత్యక్రియలు నిర్వర్తించేందుకు తమ కులస్థులు సహరించలేదని, తమ కుటుంబాన్ని కులం నుండి భాహిస్కరించారని చెల్లెళ్ళు వాపోయారు. లక్షల ఆస్తిని కూడబెట్టుకున్న ముత్యాలుకు లక్షలు అక్కరకు రాకపోలేదు సరికదా. చివరికి తను చిన్ననాటి నుండి నా కులం అనుకున్న వారే ముఖం చాటేయ్యడం.గ్రామస్థులు సైతం ముందుకు రాకపోవటం ఒకింత భాధను కలిగిస్తున్నా...నేటి సమాజానికి మనం ఏం నేర్పుతున్నామని , సభ్య సమాజం తలదించుకునేలా ఉంది ఈ సంఘటనను చూస్తుంటే అని సమీప గ్రామాల ప్రజలు చర్చించుకోవటం విశేషం.

# పండితాపురం పశువుల సంతను సందర్శించిన డీపీఓ

–బాధ్యతగా సంతను నిర్వహించాలి

–అవకతవకలు జరిగితే చర్యలు తప్పవు

కామేపల్లి సూర్య మేజర్




మండల పరిధిలోని కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ లోని పండితాపురం శ్రీ కృష్ణ ప్రసాద్ పశువుల సంతను జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ బుధవారం సందర్శించారు. గతం లో సంత ను వేలం లో దక్కించుకున్నవారి గడువు తీరడంతో రెండు సార్లు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేలం పాటను నిర్వహించగా పాటదారులు మద్దతు ధర ఎక్కువైందని ముందుకు రాకపోవడం తో వేలం పాట వాయిదా పడింది. దీంతో ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో వేలం పాటను నిర్వహించలేదు. దీంతో కలెక్టర్ ఆదేశాలతో పంచాయతీ సిబ్బంది సంతను నిర్వహించారు. అధికారులు సంతను బాధ్యత గా నిర్వహించాలని, అవకతవకలు జరిగితే చర్యలు తప్పవని డీపీఓ హరిప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమం లో డీ ఎల్ పీ ఓ కె. ప్రభాకర్, ఎంపీడీఓ జి. రవీందర్, పంచాయతీ కార్యదర్శులు జి. నెహ్రూ, పి. అనిల్ కుమార్, రవికుమార్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సెలవులను సద్వినియోగం చేసుకోవాలి

### విద్యార్థులతో రచయిత రాంప్రసాద్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



వేసవి సెలవు దినాలను సద్వి నియోగం చేసుకోవాలని రచయిత రాంప్రసాద్ విద్యార్థులకు సూచించారు. పెనుబల్లి మండలం వియం బంజర్ గ్రామంలోని అరుణోదయ మెరిట్ స్కూల్ లో విద్యార్థులకు సెలవులు పట్ల పలు సూచనలు సలహాలు తెలియజేసారు. వచ్చే వేసవి సెలవు రోజులల్లో కేవలం విద్యార్థులు సెల్ ఫోన్లతో మాత్రమే కాలక్షేపం చేయకుండా స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ కోర్సులు నేర్చుకోవడం ద్వారా సెలవులను సద్విని యోగం చేసుకోవాలని కోరారు. వేసవిలోఎండల తీవ్రత దృష్ట్యా శీతల పానీయాలకు, జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని నిమ్మ రసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి సహజ పానీయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## వడదెబ్బకు వాడి పోతున్న ఉపాధి హామీ కూలీలు...

### వడదెబ్బ తగిలి ఉపాధి హామీ కూలీ అస్వస్థత...

### 43 శాతం ఉష్ణోగ్రత ఉన్న... కనీస సౌకర్యాలు సున్నా....



**చింతకాని :** మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన బోళ్ల శివ రావమ్మ 55 ఉపాధి హామీ పనికి వెళ్లి వడదెబ్బకు గురయ్యారు కుటుంబీకులు తెలిపిన వివరాలు మేరకు రోజు మాదిరిగానే బుధవారం ఉదయకాల సమయంలో ఉపాధి హామీ పనికి వెళ్లినటువంటి శివరామమ్మ పని చేసుకుని ఇంటికి వస్తున్న క్రమంలో వడదెబ్బ తాకి అస్వస్థతకు గురైందని వారు తెలిపారు దీంతో శివరావమ్మకు వాంతులు విరోచనాలు తో పాటు తీవ్రమైన జ్వరంతో ఉన్నారని కుటుంబీకులు తెలిపారు ఎండాకాలం అధికమైన ఎండలు ఉంటున్న కారణంగా అధికారులు తక్షణం స్పందించి ఉపాధి హామీ కూలీల ఆరోగ్య రీత్యా పని గంటల సమయాన్ని తగ్గించి ఉపాధి హామీ కూలీలను వడదెబ్బ పాడిన పడకుండా తగు చర్యలు తీసుకోవాలని కూలీలు కోరుతున్నారు పని జరిగే ప్రాంతంలో కనీస సౌకర్యాలు కూడా కరువయ్యా అని అన్నారు. పని జరిగిన ప్రాంతంలో ఎండ బారి నుండి కాపాడుకోవడం కోసం టార్పాలిన్ పట్టాలతో నీడ ఉండేలా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని త్రాగటానికి మంచినీరు తో పాటు మెడికల్ కిట్ ను కూడా ఏర్పాటు చేయాలని ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ (3) :**
మండలంలో యాసంగి 2023-24 కి సంబంధించి 8 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని మండల వ్యవసాయాధికారిని రామడుగు వాణి తెలియజేశారు . మండలంలోని నరసింహులగూడెం ,కొత్తూరు, పాలేరు ,జక్కేపల్లి, జుజ్జులరావుపేట ,జీళ్ళ చెరువు ,చేగొమ్మ తదితర గ్రామాలలో ధాన్యము కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయని , రైతులు తేమశాతం 17 % లోగా ఉండే ధాన్యాన్ని తీసుకువచ్చి నట్లయితే, ఈ కోనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని తీసుకుంటారని , రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోగలరని కూసుమంచి మండల వ్యవసాయ అధికారిని రామడుగు వాణి సూచించారు.



## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా స్నాతకోత్సవం..

**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్..**
ఖమ్మం మామిళ్ళ గూడెం లో గల శ్రీ చైతన్య స్కూల్ నందు బుధవారం యూకేజీ మరియు ఐదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. దీనికి గాను పిల్లలు భవిష్యత్తులో ఇంకా మంచి,మంచి బహుమతులను అందుకోవాలని, వారి యొక్క తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని, పిల్లలందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని డైరెక్టర్ శ్రీవిద్య సందేశం ఇచ్చారు . అనంతరం పిల్లలందరూ ఆట పాటలతో చక్కటి నృత్య ప్రదర్శనతో అలరించారు. అనంతరం పిల్లలందరికీ పట్టాలు, ధృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య , ఏజీఎం చేతన్ , ప్రిన్సిపాల్ నీరజ, అకాడమీ ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ పార్వతి, ప్రీ ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ గౌతమి, డీన్ రామ్,ప్రైమరీ ఇన్చార్జి సుకన్య, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి గీత విద్యార్థినీ,విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనిలో గందరగోళం సృష్టిస్తున్న అధికారులు ..

### ఉపాధి హామీ పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలి..

### రోజుకి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్..

### 200 రోజులు అన్ని దినాలు కల్పించాలి...

### వ్యవసాయ కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి దాసరి మల్లయ్య..





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 3)మండలంలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను ప్రదేశాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బృందం పర్యటించింది.పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విపరీతమైన ఎండలు ఉన్నవి దృష్టిలో ఉంచుకొని పని ప్రదేశంలో టెంట్లు ఏర్పాటు చేయాలని,మంచి నీటి సౌకర్యం,ఓఆర్ఎస్ ప్యాకెట్స్ మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని,ప్రతి ఒక్కరికి 200 పని దినాలు కల్పించి కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి రూ 600చెల్లించాలని,గడ్డ పలుకులు,పారలు,తట్టలు ప్రభుత్వాన్ని అందించాలని డిమాండ్ చేశారు.పేస్లిప్ అందించడంతోపాటు వారం వారం బిల్లులను చెల్లించాలని ప్రజా పాలన గ్రామసభలో దరఖాస్తు చేసుకున్న 18 సంవత్సరాలు నిండిన అర్హులందరికీ సంవత్సరానికి రూ12000 వెంటనే చెల్లించాలని కూలీలందరికీ కూలి బంధు ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.ఒకరి గ్రూపులో నుండి మరొక గ్రూపులోకి మార్చటం గ్రూపులోకి మారుస్తూ ఉపాధి కార్మికుల్ని ఇబ్బందులు పెడుతున్న అధికారులు.పెరుగుతున్న నిత్యవసర సరుకులకు అనుకూలంగా వేతనాలు ఇవ్వకపోవడం ఉపాధి కార్మికులని ఇబ్బందులకి గురి చేస్తున్నాయి.కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా దెబ్బ తింటున్న ఉపాధి కార్మికులు,గతంలో ప్రభుత్వం 272 రూపాయలు ఇవ్వాల్సిన అవసరం ఉండేది.కానీ 100, 150 కంటే ఎక్కువ ఇచ్చే పరిస్థితి లేదు.కానీ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉపాధి కార్మికులకి కనీసం వేతనం రోజుకి 600 రూపాయలు ఇవ్వాలని 200 రోజులు పని కల్పించాలని పెద్ద ఎత్తున పోరాటాలుచేస్తే,పని ప్రదేశంలో కార్మికుల్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ.. మల్లయ్య ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోవటం వల్ల,అనేక అంశాల పైన పోరాటం చేయడం జరిగింది.దాని ఫలితంగా 2024 మార్చిలో 28 రూపాయలు పెంచి మొత్తం 300 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది.కానీ పెరిగిన వేతనం ఏదైతే ఉందో దానికి తగ్గట్టుగా పని భారాన్ని కూడా పెంచి,పెద్ద ఎత్తున ఉపాధి కార్మికుల్ని ఉపాధి పనికి దూరం చేసే పరిస్థితి ఉంది.ఈ ప్రభుత్వం అధికారులు తీసుకొస్తుంది అని,కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దారుణంగా బడ్జెట్లో ఉపాధి కార్మికులకి డబ్బులు కేటాయించకుండా ఉండటం పని కార్మికులకు దూరం చేయటం ఇష్టమైతే చేయండి కష్టమైతే మానేయండి అనే రీతిలో,కార్మికుల పైన భారాలను మోపుతున్న మోడీ ప్రభుత్వం రెండు ఫోటోలు అంటూ మూడు ఫుటోవులు అనటం పని ప్రదేశంలో పని కూడా చేయకుండా ఫోటోలు కే పరిమితం చేస్తూ పనిచేయట్లేదు అని చెప్పి కొలత ప్రకారం చేయట్లేదని ఇస్తున్న వేతనాలను తగ్గించి దారుణంగా ఉపాధి కార్మికులని నష్టపెడుతున్న ప్రభుత్వం కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ధరలు విపరీతంగా పెంచుతూ జిఎస్టి పేరుతో కార్మికుల్ని దారుణంగా దెబ్బతీస్తుందని,అంతేకాదు ఇవాళ దేశంలో కులాల తోటి మతాలతోటి రెచ్చగొట్టి కార్మికుల యొక్క నిత్యవసర సరుకులు కొనుక్కొనే పరిస్థితి లేదు దారుణంగా ధరలు పెంచుతూ కులాలు మతాల తోటి కొట్టుకు చావండి అనే నినాదాన్ని తీసుకొస్తున్న మోడీ ప్రభుత్వం రానన్న కాలంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్మికులందరూ కూడా కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించే విధంగా కార్మికులు,తెలంగాణ ప్రజలు ఏకం కావలసిన అవసరం ఎంతైనా ఉందని వ్యవసాయ కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి దాసరి మల్లయ్య కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్,పచ్చిపాల నరసయ్య,దాసరి సైదులు,బానోత్ శంకర్,జ్యోతి,సరోజిని,వీరలాల్ ,ఉపాధి హామీ మెట్లు కూలీలు పాల్గొన్నారు

